ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

అణు వైద్యం పట్ల మహారాష్ట్ర శ్రద్ధ

బొంబాయి, సెప్టెంబర్ 3— త్వరలో బొంబాయి, పూనా, నాగపూర్, ఔరంగాబాద్‌లలో ప్రారంభించనున్న అణు వైద్యకేంద్రాలకు 3.32 లక్షల రూపాయల ఖర్చులో అయిదు నెట్ల బరోటోపే పరికరాలను కొనుగోలు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ కేంద్రాలను నడపడానికి కావలసిన సుశిక్షితమైన సిబ్బంది ఇదివరకే లభ్యమైంది. నగరంలోని జె. జె. గ్రూప్ ఆసుపత్రులలో ఏర్పాటు చేసిన అణు వైద్యకేంద్రానికి ఇటీవలనే ఒక సెట్‌ను 50 వేల రూపాయలకు కొనుగోలు చేశారు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

122608

GHANTA CIGARS

ఘంటచుట్టలు

శ్రేష్ఠమైనవి.

సందర్భంలో ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా ఇయటకు పోనీయక మీ తీర్థశక్తికి తోడ్పడును.

Depot N.H.R. Nagar 4Lane, GUNTUR

రేవతి టుబాకో కంపెనీ, గాంధీనగర్, హైదరాబాద్ (A. P.)

సంపుటి 13 :: సంచిక 65 | విజయవాడ, సెప్టెంబరు 4, 1972 సోమవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

భూకమతాల బిల్లుపై అసెంబ్లీ చర్చలో ఉద్రిక్త స్థితి

కాంగ్రెసు పార్టీ సభ్యుల మధ్యనే వాగ్వివాదం: వివిధ పక్షాల సభ్యుల మధ్య కూడా వాదోపవాదాలు

సీలింగ్ బిల్లులో తీవ్రమైన మార్పులు రావాలని శ్రీకృష్ణ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 3—

భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లుపై ఈ సాయంత్రం శాసన సభలో చర్చ కొనసాగుతున్నప్పుడు పెక్కుసార్లు ఉద్రిక్త పరిస్థితికి దారితీస్తూ కాంగ్రెసు సభ్యులకు మధ్య వేర్వేరు పార్టీలకు చెందిన సభ్యులమధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగినాయి.

అధ్యక్షస్థానంలోవున్న ఉప సభాపతి శ్రీ పి. జగన్నాథరావు సమయస్ఫూర్తిగా సభ్యుల వాగ్వాదాలను అదుపుచేశారు.

తమ ప్రసంగంలో భూస్వాములను తీవ్రంగా విమర్శిస్తూ "వారు నీచాతినీచమైన అమానుష ఎత్తుగడలను" గర్హిస్తూ వారికి కొందరు శాసనసభ్యులు ఏజెంట్స్‌గా వ్యవహరించి సంతకాల ఉద్యమం ఒకటి ప్రారంభించారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాశయ్య అనినప్పుడు ఆయన పక్కనే కూర్చొని వున్న మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి తీవ్రమైన అభ్యంతరం చెప్పారు.

బిల్లులో మార్పులు కోరిన శాసన సభ్యులను భూస్వాముల ఏజెంట్లుగా వారు నీచమైన పనిచేస్తున్నట్టు అభివర్ణించడం మర్యాదగా లేదని, దీనిని రికార్డు నుంచి తొలగించాలని శ్రీ జైపాల్‌రెడ్డి పట్టుబట్టారు.

సభాపతి శ్రీ జగన్నాథరావు ఇద్దరు సభ్యులను అదుపులోకి తీసుకొనేందుకు ప్రయత్నించగా "జైపాల్‌రెడ్డిగారు ఎందుకు భయపడుకొంటున్నారో అర్థంకావడం లేదు"అని శ్రీ కాశయ్య వ్యాఖ్యానించారు.

దానితో ఉద్రేకం మరికొంత హెచ్చింది.

శ్రీ జైపాల్‌రెడ్డి, శ్రీ కాశయ్య ప్రసంగంలోని అభ్యంతరకరమైన భాగాలు రికార్డు నుంచి తొలగించాలని, అవి సభాహక్కులను భంగపరచేవిగా వున్నాయని అన్నారు.

తనకు ఈ విషయం లిఖితపూర్వకంగా తెలుపవలసిందని శ్రీ జైపాల్‌రెడ్డిని ఉప సభాపతి కోరగా శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి వేదాంతి

శ్రీ కాశయ్య వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇతర సభ్యుల హక్కులకు భంగంకలిగించేదిగా, అమర్యాదకరంగా వున్నాయని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. అ దశలో ముఖ్యమంత్రి సభలో లేరు.

పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు "మీరు (శ్రీనివాసులురెడ్డి) మా మీద ఎన్నో ఆరోపణలు, దూషణలు మీ ప్రసంగంలో చేశారు. ముఖ్యమంత్రినే రైతు కంటకుడని అన్నారు. అయినా మే మెవరము మీ ప్రసంగానికి అడ్డు తగులలేదు. మరి మీరు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాశయ్య ప్రసంగానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు

కూర్చొన వలసిందిగా పెక్కు సందర్భాలలో ఉప సభాపతి ఆదేశంగా శ్రీ లక్ష్మణ్ బాపూజీకి సర్దిచెప్పవలసిందిగా శ్రీ రజాబలి ఖానిని కోరవలసివచ్చింది.

మరొక సందర్భంలో మజ్లిస్ సభ్యుడు శ్రీ ఒవాసికి, కాంగ్రెసు సభ్యుడు శ్రీకొండా లక్ష్మణ్‌కు మధ్య వాగ్వాదం జరిగింది.

బిల్లులో కొన్ని అంశాలు మత వివక్షతతో మహమ్మదీయులకు అన్యాయం చేసేవిగా వున్నాయని అంటూ ఇది అలీఘర్ యూనివర్శిటీ బిల్లువలెనే వుందని శ్రీ ఒవాసి వ్యాఖ్యానించడంతో వాగ్వివాదం చెలరేగింది

మూడవ సందర్భంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ నానాదాస్, శ్రీ శ్రీనివాసులు రెడ్డికి వాగ్వాదం జరిగింది.

నెల్లూరు జిల్లా కరెక్టర్‌కు శ్రీ శ్రీనివాసులురెడ్డికి సంబంధించిన ఒక సంఘటనను శ్రీ నానాదాస్ ప్రస్తావించడం శ్రీ శ్రీనివాసులురెడ్డి అందుకు నిరసన తెలపడంతో ఈ వాగ్వివాదం మొదలైంది.

ఎవరిపేర్లు ప్రస్తావించవలదని ఉప సభాపతి విజ్ఞప్తిచేయగా "తమతోపాటు త్రాగితిని లంచాలు పుచ్చుకోనందుకు కొందరు అధికారులపై నాయకులు ఆగ్రహంగా వుంది".

"ప్రగతిశీల భావాలు గల ఈ అధికారులు వారి అటలు సాగనివ్వరు" అని శ్రీ నానాదాస్ అనగా శ్రీ శ్రీనివాసులురెడ్డి లేచి ఆగ్రహంతో తీవ్రనిరసనలు తెలిపారు. ఉప సభాపతి ఉభయుల మధ్య వాగ్వివాదం జరుగకుండా చూచారు.

చర్చ వివరాలు

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు సభ్యులలో అధ్యక్షస్థానంలోవున్న ఉప సభాపతి శ్రీ పి. జగన్నాథరావు సమయస్ఫూర్తిగా సభ్యుల వాగ్వాదాలను అదుపుచేశారు.

తమ ప్రసంగంలో భూస్వాములను తీవ్రంగా విమర్శిస్తూ "వారు నీచాతినీచమైన అమానుష ఎత్తుగడలను" గర్హిస్తూ వారికి కొందరు శాసనసభ్యులు ఏజెంట్స్‌గా వ్యవహరించి సంతకాల ఉద్యమం ఒకటి ప్రారంభించారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాశయ్య అనినప్పుడు ఆయన పక్కనే కూర్చొని వున్న మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి తీవ్రమైన అభ్యంతరం చెప్పారు.

బిల్లులో మార్పులు కోరిన శాసన సభ్యులను భూస్వాముల ఏజెంట్లుగా వారు నీచమైన పనిచేస్తున్నట్టు అభివర్ణించడం మర్యాదగా లేదని, దీనిని రికార్డు నుంచి తొలగించాలని శ్రీ జైపాల్‌రెడ్డి పట్టుబట్టారు.

సభాపతి శ్రీ జగన్నాథరావు ఇద్దరు సభ్యులను అదుపులోకి తీసుకొనేందుకు ప్రయత్నించగా "జైపాల్‌రెడ్డిగారు ఎందుకు భయపడుకొంటున్నారో అర్థంకావడం లేదు"అని శ్రీ కాశయ్య వ్యాఖ్యానించారు.

దానితో ఉద్రేకం మరికొంత హెచ్చింది.

శ్రీ జైపాల్‌రెడ్డి, శ్రీ కాశయ్య ప్రసంగంలోని అభ్యంతరకరమైన భాగాలు రికార్డు నుంచి తొలగించాలని, అవి సభాహక్కులను భంగపరచేవిగా వున్నాయని అన్నారు.

తనకు ఈ విషయం లిఖితపూర్వకంగా తెలుపవలసిందని శ్రీ జైపాల్‌రెడ్డిని ఉప సభాపతి కోరగా శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి వేదాంతి

శ్రీ కాశయ్య వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇతర సభ్యుల హక్కులకు భంగంకలిగించేదిగా, అమర్యాదకరంగా వున్నాయని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. అ దశలో ముఖ్యమంత్రి సభలో లేరు.

పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు "మీరు (శ్రీనివాసులురెడ్డి) మా మీద ఎన్నో ఆరోపణలు, దూషణలు మీ ప్రసంగంలో చేశారు. ముఖ్యమంత్రినే రైతు కంటకుడని అన్నారు. అయినా మే మెవరము మీ ప్రసంగానికి అడ్డు తగులలేదు. మరి మీరు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాశయ్య ప్రసంగానికి ఎందుకు అడ్డు తగులుతున్నారు

కూర్చొన వలసిందిగా పెక్కు సందర్భాలలో ఉప సభాపతి ఆదేశంగా శ్రీ లక్ష్మణ్ బాపూజీకి సర్దిచెప్పవలసిందిగా శ్రీ రజాబలి ఖానిని కోరవలసివచ్చింది.

మరొక సందర్భంలో మజ్లిస్ సభ్యుడు శ్రీ ఒవాసికి, కాంగ్రెసు సభ్యుడు శ్రీకొండా లక్ష్మణ్‌కు మధ్య వాగ్వాదం జరిగింది.

బిల్లులో కొన్ని అంశాలు మత వివక్షతతో మహమ్మదీయులకు అన్యాయం చేసేవిగా వున్నాయని అంటూ ఇది అలీఘర్ యూనివర్శిటీ బిల్లువలెనే వుందని శ్రీ ఒవాసి వ్యాఖ్యానించడంతో వాగ్వివాదం చెలరేగింది

మూడవ సందర్భంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ నానాదాస్, శ్రీ శ్రీనివాసులు రెడ్డికి వాగ్వాదం జరిగింది.

నెల్లూరు జిల్లా కరెక్టర్‌కు శ్రీ శ్రీనివాసులురెడ్డికి సంబంధించిన ఒక సంఘటనను శ్రీ నానాదాస్ ప్రస్తావించడం శ్రీ శ్రీనివాసులురెడ్డి అందుకు నిరసన తెలపడంతో ఈ వాగ్వివాదం మొదలైంది.

ఎవరిపేర్లు ప్రస్తావించవలదని ఉప సభాపతి విజ్ఞప్తిచేయగా "తమతోపాటు త్రాగితిని లంచాలు పుచ్చుకోనందుకు కొందరు అధికారులపై నాయకులు ఆగ్రహంగా వుంది".

"ప్రగతిశీల భావాలు గల ఈ అధికారులు వారి అటలు సాగనివ్వరు" అని శ్రీ నానాదాస్ అనగా శ్రీ శ్రీనివాసులురెడ్డి లేచి ఆగ్రహంతో తీవ్రనిరసనలు తెలిపారు. ఉప సభాపతి ఉభయుల మధ్య వాగ్వివాదం జరుగకుండా చూచారు.

చర్చ వివరాలు

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు సభ్యులలో

పాటు చాలామంది ప్రతిపక్ష సభ్యులు కూడా మిగులు భూమి పంచిన పేదలకు తగిన ఆర్థిక సౌకర్యాలు కల్పించాలని, అనలు వారి వద్ద నుంచి భూమి ధర వసూలు చేయడం కూడా ధర్మం కాదని వాదించారు.

అయితే, చర్చను ప్రారంభించిన కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వేములవల్లి శ్రీకృష్ణ బిల్లులో ఇంకా తీవ్రమైన మార్పులు రావాలని కోరగా. ఈ బిల్లువల్ల మధ్యతరగతి రైతులకు అన్యాయం జరుగుతుందని ఎ.పి.పి.డి. నాయకుడు శ్రీ కె. రంగదాస్ వాదించారు.

ఈ రోజు చర్చను కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి తమపై వస్తున్న వత్తిడికి లొంగకుండా ఈ బిల్లులో ఇంకా తీవ్రమైన మార్పులు తీసుకురావాలని కోరారు.

భూ సంస్కరణలు ప్రవేశపెట్టడానికి స్వాతంత్ర్యం రాకముందు కాంగ్రెసు పార్టీ కరాచీలో చేసిన తీర్మానం. స్వాతంత్ర్యానంతరం చేసిన వివిధ తీర్మానాలను అయన గుర్తుకు తెచ్చారు. అయితే ఇంతవరకు చేసిన చట్టాలన్నీ దండుగమారినవని. అందువల్ల ఇప్పుడైన చిత్తశుద్ధితో భూసంస్కరణలు ప్రవేశపెట్టాలని అయనకోరారు.

ఈ బిల్లువల్ల రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నదని లేవదీసిన ఆందోళన ప్రజలను మభ్యపెట్టడానికి భూస్వాములు లేవదీసిన ఆందోళన మాత్రమేనని, ఈ బిల్లువల్ల నష్టపోయేది నూటికి నల్గురు మాత్రమేనని అయన వివరించారు.

ప్రజలు ఇంతవరకు సమాజ శ్రేయస్సు కోసం కల్పించబడిన ఆర్థిక వసుపాయాలన్నింటిని తమ గుప్పిట్లో పెట్టుకుని, రాజకీయాధికారాన్ని కూడా తమ చేతులతో పెట్టుకొని అనుభవిస్తున్న నల్గురి కోసం యావత్తు ప్రజాస్వామ్యానికి ద్రోహంచేసే సహింపబోరని శ్రీ శ్రీకృష్ణ హెచ్చరించారు.

ఋణ విమోచన బిల్లు

అప్పులపాలైన రైతులు అప్పులు ఎలా తీర్చుకొనగలరు? అన్న వాదానికి సమాధానంగా మూడు నెలలలో ముఖ్యమంత్రి ఋణ విమోచన బిల్లు ప్రవేశపెట్టాలని అయన సూచించారు.

"ఉత్పత్తి తగ్గబోదు"

ఈ బిల్లువల్ల ఉత్పత్తి తగ్గిపోయిందన్న వాదాన్ని ఖండిస్తూ జపాన్‌లో భూమి వున్న వారికి నూటికి 90 వంతుల మందికి అయిదెకరాలకు మించి లేదని, పైగా చిన్నకమతాలవల్ల ఉత్పత్తి పెరుగుతుందన్న అంశం పరిశోధన ద్వారా శాస్త్రీయంగా నిరూపించబడినదని అయన చెప్పారు.

నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

భూ సంస్కరణలు జరగనిది నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదని కూడా శ్రీ శ్రీకృష్ణ హెచ్చరించారు.

ఈ బిల్లుపై కాంగ్రెసు పార్టీలో వచ్చిన వత్తిళ్ళ ఫలితంగా సెలక్టు కమిటీలో కొన్ని మినహాయింపులు జరిగాయని, ప్రాంతీయ సంఘంలో పరికొన్ని మినహాయింపులు జరిగాయని. ఇలామినహాయింపులు పెరుగుతున్న కొద్దీ మిగులు భూమి తగ్గుతుందని బిల్లును ఈ విధంగా నీరుగార్చకుండా వుండగలదని అయన హెచ్చరించారు.

దేవాలయాల భూములు

దేవాదాయ వగైరా భూములను బిల్లు నుంచి మినహాయించడంవల్ల సుమారు 4.5 లక్షల ఎకరాల భూమికి ఈ బిల్లు వర్తించదని అయన చెప్పారు. దేవస్థానాలలో దీపారాధన డబ్బులు కూడా కాజేస్తున్నారని. అర్చకులకు సంవత్సరాల తరబడిగా జీతభత్యాలు ఇవ్వడంలేదని. ఇట్టి పరిస్థితులలో దేవాదాయ భూములను మినహాయించడం సమంజసంకాదని అయన చెప్పారు. ఈ విషయాలను దృష్టిలో వుంచుకుని ఆ మినహాయింపులను రద్దుచేయాలని అయనకోరారు.

"మధ్య తరగతి రైతుకు అన్యాయం"

సోషలిస్టు లక్ష్య సాధనకే ఈ బిల్లు నిర్దేశించబడినదని చెబుతున్నప్పటికీ, మధ్య తరగతి రైతుకు అన్యాయం జరుగుతున్నదని శ్రీ కె. రంగదాస్ (ఎ.పి.పి.డి.) అన్నారు. రావణాసురుడు సూర్యణఖకు ఇచ్చిన రుద్ర భూములవంటి కొన్ని పెట్ట భూములపై

(మిగతా 3 వ పేజీలో)

గయ సెంట్రల్ జైలులో కాల్పులు

ఒకని మృతి, 55 మందికి గాయాలు

గయ, సెప్టెంబరు 3—గయ సెంట్రల్ జైలులో హింసాయుత చర్యలకు దిగి, పారిపోవ్వుతున్న ఖైదీలను అదుపులోకి తేవడానికి పోలీసులు జరిపిన లాఠీచార్జి, కాల్పులలో ఒక ఖైదీ మరణించగా. 55 మంది గాయపడ్డారు.

ఇద్దరు మేజిస్ట్రేట్‌లు, 15 మంది పోలీసు అధికారులు, 50 మంది కానిస్టేబుల్స్ గాయపడిన తరువాత పోలీసులు కాల్పులు జరిపి పట్టణ జిల్లా మేజిస్ట్రేట్ పత్రికల వారికి నలిపారు.

సకాలంలో మురికి వాడల నిర్మూలన

అత్యవసర ప్రాతిపదికపై కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్రపతి శ్రీ గిరి సూచన

మద్రాసు, సెప్టెంబరు 3—

సకాలంలో అత్యవసర ప్రాతిపదికపై మురికివాడల నిర్మూలన జరగకపోతే, ఆ సమస్యను పరిష్కరించడం అసాధ్యమవుతుందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

మురికివాడలు ద్వేషం, హింస పెరగడానికి మూల స్థానాలని అయన నే డిక్కడ మద్రాస్ నగర సహకార గృహ నిధి సంఘం వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు.

దేశంలోవున్న పరిమిత వనరులనుసాధ్యమైనంత బాగా ఉపయోగించుకుని గృహాలను త్వరగాబాగుగా నిర్మించేవిధానాలనుకనుగొనాలని అయన ఇంజనీర్లకు, వాస్తు శిల్పులకు విజ్ఞప్తి చేశారు.

ఇళ్ళ నిర్మాణానికి వ్యయంచేసిన డబ్బు సత్ఫలితాలను ఇచ్చే మంచి పెట్టుబడి అని అయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణం గురించి ప్రస్తావించి. పల్లెపట్టులలో ఉపాధి సౌకర్యాలు పెంచడమేకాక. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అయన అన్నారు.

స్వయం సహాయం ప్రాతిపదికపై గ్రామాలను పూర్తిగా పునరుద్ధరించాలని అయన అన్నారు.

గ్రామస్థులు ఇటుకలు, పెంకులు, తలుపులు, కిటికీలు తయారు చేసుకొనడానికి సహకార కార సంఘాలు నెలకొల్పాలని. ఫలితంగా గృహనిర్మాణ వ్యయం తగ్గుతుందని అయన అన్నారు.

ముగ్గురు అమెరికన్ యుద్ధ ఖైదీల విడుదల

ఉత్తర వియత్నాం ప్రకటన

హాంకాంగ్, సెప్టెంబరు 3— ఉత్తర వియత్నాం ముగ్గురు అమెరికన్ యుద్ధ ఖైదీలను విడుదల చేస్తుందని విదేశాంగ శాఖ ప్రకటించినట్టు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

పెక్కుమంది యుద్ధఖైదీలను ఉత్తర వియత్నాం విడుదల చేయగలదని వాషింగ్టన్‌లో సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ కార్యదర్శి ప్రకటించిన కొద్ది గంటలలోనే హానోయ్ ఈ ప్రకటన చేసింది.

ఉత్తర వియత్నాం జాతీయ దినోత్సవం సందర్భంలో యుద్ధ ఖైదీలను విడుదలచేస్తున్నట్టు హానోయ్ ప్రకటించింది.

ఆ ముగ్గురిని మానవతా దృక్పథంతో తాము విడుదల చేస్తున్నట్టు ఉత్తర వియత్నాం తెలియచేసింది.

వారి ముగ్గురిపేర్లు: లెఫ్టినెంట్ హర్బర్ట్ లిగాన్‌గార్ట్, లెఫ్టినెంట్ నాకిన్, మేజర్ ఎడ్వర్డ్ నైట్ ఎలియాస్.

అధికోత్పత్తి కోసం కొత్త పంటల విధానం

అయిదవ ప్రణాళికలో అనుసరించాలని అధ్యయన బృందం పత్రంలో సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3—

వ్యవసాయంలో అయిదవ ప్రణాళిక లక్ష్యాలకు సంబంధించిన పత్రంలో పూర్తిగా కొత్త పంట విధానానికి ప్రయత్నించాలని సూచించారు.

నేలసారం, నీటి వినియోగం ప్రాతిపదికపై తక్కువ భూమిలో ఎక్కువ పంట పండించడానికి అధికోత్పత్తి విత్తనాలను బాగా వాడాలని సూచించారు.

వ్యవసాయ పరిశోధన మండలి నియమించిన అధ్యయన బృందం ఈ పత్రం తయారుచేసింది.

ప్రస్తుతం పెరుగుతున్న జనాభానుబట్టి భవిష్యత్తులో ఆహారోత్పత్తిలో సుస్థిరతను, అధిక నిలవలను, వ్యవసాయదారుల సౌభాగ్యానికి ప్రాధాన్యమివ్వాలని వారు పేర్కొన్నారు.

నాలుగవ ప్రణాళికలో వ్యవసాయ పరిశోధన కార్యక్రమాలలో కొన్ని లోపాలు జరిగాయని ఈ పత్రంలో పేర్కొన్నారు.

ప్రోద్దుతిరుగుడు పువ్వు. సోయాబీన్స్ పంట, కోత్తపంటలలో పరిశోధన కార్యక్రమాలను హెచ్చుచేయాలని సూచించారు.

పప్పు, జొన్న, గోధుమ వంటి పంటలు పండించే భూముల విస్తీర్ణం తగ్గించి అదే సమయంలో ఆ పంటల హెచ్చు రాలు బడికి ప్రయత్నించాలని అధ్యయన బృందం వారు సూచించారు.

కొన్నిసార్లు తృణ ధాన్యాలు సరిగా పండని చోట, కాయధాన్యాలు, చమురుగింజలు ఎక్కువగా పండుతాయని అందువల్ల తరచు పంటలలో మార్పుచేస్తూ పండాలని బృందం సూచించింది.

చీడపురుగుల గురించి వ్యాధుల గురించి ముందుగా చెప్పే కార్యక్రమం నిర్వహించాలని వీరు పేర్కొన్నారు.

పరిశ్రమలలో విదేశీ సహకారం

నిబంధనలను సరళం చేయనున్నట్టు శ్రీ మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— వాణిజ్య పరిశ్రమల ప్రతినిధుల సూచన మేరకు ఎగుమతి ప్రధానమైన పరిశ్రమలలో విదేశీ సహకారం అనుమతికి సంబంధించి నిబంధనలను సరళం చేయడానికి సిద్ధంగా వున్నట్టు విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా చెప్పారు.

వాణిజ్య బోర్డు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, ఎగుమతి ప్రధానమైన పరిశ్రమలలో విస్తరణకు లేదా ఉత్పత్తి శక్తిపెంపుదలకు అంకుటు విధించబోమని అయన చెప్పారు.

ఎగుమతుల విషయంలో ఏమి కొతం పెంపుదల లక్ష్యాన్ని సాధించలేక పోయామని అయన చెప్పారు.

ఈజిప్ట్ విదేశాంగ మంత్రితో జారింగ్ రహస్య చర్చలు

జినీవా, సెప్టెంబరు 3— పశ్చిమ ఆసియాలో సమితి ప్రత్యేక దూత డాక్టర్ గున్నార్ జారింగ్ మొన్న రాత్రి ఈజిప్టు ఎదేశాంగ మంత్రి మహమ్మద్ ఫౌజీతో రహస్య చర్చలు జరిపారు.

పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు ప్రెసిడెంట్ సాదాత్ కొత్త ప్రతిపాదనలు చేసి వుండవచ్చునని అయన చెప్పారు.

తాము మొత్తం పశ్చిమ ఆసియా పరిస్థితిని గురించిచర్చించామని. జనరల్ అసెంబ్లీ సమావేశ కాలంలో న్యూయార్క్‌లో తిరిగి చర్చలు జరపడానికి. అంగీకరించడమని అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఫౌజీ తెలియజేశారు.

దేశంలో విదేశీ కంపెనీలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— దేశంలో మొత్తం విదేశీ యాజమాన్యం కలిగిన కంపెనీలు 92 వున్నాయని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ చెప్పారు.

విదేశీ భాగస్వామ్యం కలిగిన కంపెనీలు 126 వున్నాయని అయన చెప్పారు.

ఢిల్లీ పత్రికా రచయిత శ్రీ గురుదత్ మరణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గురుదత్ హృద్రోగంవల్ల నేటి ఉదయం మరణించారు. ఈయన వయస్సు 52 సంవత్సరాలు.

శ్రీ గురుదత్ కడచిన పదిహేను సంవత్సరాలుగా "ప్రెస్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో పనిచేస్తున్నారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె వున్నారు.

లోకంతీరు

"మరికొన్ని పూళ్ళకు సీసాలతో పాలసరఫరాటు చేశారట!"

"పాలు ఏమైనాగాని, ప్రస్తుతం ప్రభుత్వం కొన్ని పూళ్ళకు, సీసాలతో నీటి సరఫరా ఏర్పాటు చేస్తే చాలా మంచిది!"

బొంబాయి శివారులో సంఘర్షణ

పోలీసు ఉద్యోగి మృతి: పలువురికి గాయాలు

బొంబాయి, సెప్టెంబర్ 3— బొంబాయి ఉత్తర శివార్లు విఖ్రోలీలోని గోద్రెజ్ వర్కర్స్ కాలనీలో నిన్న సాయంత్రం జరిగిన సంఘర్షణలో ఒక పోలీసు ఉద్యోగి మరణించాడని, మరి పెక్కుమంది గాయపడ్డారని పోలీసు అధికారులు ఇన్న రాత్రి తెలియజేశారు.

ఆ ప్రాంతంలోనికి పెంటు ట్రక్కులతో శివసేన కార్యకర్తలు రావడంతో సంఘర్షణ ప్రారంభమైనదని. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి, దాన్వవాయువు ప్రయోగించారని పోలీసులు తెలియజేశారు.

ఈ సందర్భంలో 61 మందిని పోలీసులు అరెస్టు చేశారు వారిలో చాలామంది గాయపడడంతో వారిని ఆస్పత్రిలో చేర్చారు. గాయపడిన ముగ్గురు పోలీసు ఆఫీసర్లు 18 మంది కానిస్టేబిల్స్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

విశ్వంధంలోకి తీసుకొన్నవారిలో కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ దత్తాసామంత్, రెడ్ యూనియన్ నాయకుడు శ్రీ దత్తా సామంతు కూడా వున్నారని పోలీసులు చెప్పారు.

ఆ ప్రాంతంలో సంఘర్షణ ప్రారంభమైనట్టు తెలుసుకుని పోలీసులు అక్కడకు రాగానే వారిపై అల్లరిమూక ఇనుము కడ్డీలతో, కర్రలతోదాడి చేశారు.

కర్రలవల్ల తగిలిన గాయాలతో పోలీసు ఆఫీసర్ మరణించారు.

గయానాలో ఇండియా కొత్త హైకమిషనర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— బెల్జియాలో ఇండియా రాయబారి డాక్టర్ గోపాల్‌సింగ్ గయానాలో ఇండియా హైకమిషనర్‌గా శ్రీ దినకర్ హెచ్చాడి స్థానంలో నియమితులైనారు.

సిమ్లా ఒప్పందం సంపూర్ణంగా అమలు

సైన్యాన్ని డిసెంబర్ 17 నాటి స్థావరాలకు ఉపసంహరిస్తామని ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

బంగ్లాదేశ్ గుర్తింపు మంచిచెడులను పూర్తిగా నిష్పక్షపాతంగా పరిశీలించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3—

పాకిస్తాన్ జాతీయ శ్రేయస్సు, ముస్లిం బెంగాల్ శ్రేయస్సు దృష్ట్యా బంగ్లాదేశ్ గుర్తింపులోని మంచిచెడులను నిష్పక్షపాతంగా పరిశీలించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నించిందని ప్రెసిడెంట్ భుట్టో చెప్పారు.

పాకిస్తాన్ సిమ్లా ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరుపుతుందని, డిసెంబర్ 17 నాటి స్థావరాలకు సైన్యాన్ని ఉపసంహరింపకుంటుందని భుట్టో నేడు చెప్పారు.

ఈ విషయాన్ని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

కరాచి నుంచి రావల్పిండి చేరుతూ అయన లాహోర్‌లో నేటి ఉదయం పత్రికా విలేకరులతో ఈ విషయాలను చెప్పారు.

స్టీవ్ పెరిసిజ్ ఇంటర్వ్యూలో పాల్గొంటూ ఈ సమస్య ఉద్రిక్త భావాలను ప్రేరేపించింది. అయినప్పటికి వర్తమానాన్ని భవిష్యత్తును కూడా దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తున్నామని అయన చెప్పారు.

ఈ దృష్టిలోనే మేము ముజీబుర్ రహమాన్‌ను కలుసుకొని ఉభయ దేశాల మధ్య భవిష్యత్ సంబంధాలను గురించి చర్చించదలచాము"అని అయన అన్నారు.

"ఈ చర్చల తరువాత మేము తదుపరి చర్యకై కొంటాము"అని అయన అన్నారు.

అయితే ఈ విషయంలో ముజీబుర్ రహమాన్ వైఖరేక వైఖరి అవలంబించారని, అందువల్లనే ఏ మాత్రం కృషి సాధ్యం కాలేదని అయన అన్నారు.

రహమాన్ వైఖరివల్ల కొంత అనవసరమైన జాప్యం జరిగే అవకాశముప్పన్నదని అయన చెప్పారు.

ఉభయుల మధ్య చర్చల గురించి రహమాన్ ఇప్పటికైనా అవసరాన్ని గుర్తిస్తే బాగుండని భుట్టో పేర్కొన్నారు.

"బెంగాల్ పాకిస్తాన్‌లో భాగమైనా, కాకపోయినా ముస్లిం ప్రాంతమే. పాకిస్తాన్ నుంచి వేరుపడినంతమాత్రాన ఇండియాలో విలీన మవుతుందనికాదు"అనిభుట్టో వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా వుండాలనే తాను కోరుకున్నట్టు అయన చెప్పారు.

పాకిస్తాన్ పత్రికా రచయిత హెచ్చరిక

భారతీయులతో సంబంధాల గురించి ఏమీ ఒక నిర్ణయం గైకొనకపోతే పాకిస్తాన్ ఏమీ సాధించలేదని ఒక ప్రముఖ పాక్ పత్రికా రచయిత వ్యాఖ్యానించాడు.

ఉపఖండంలో శాంతిసాధనకు సిమ్లా సంధిని అమలు జరపడం ఒక మార్గమని అయన పేర్కొన్నాడు.

ఇరాక్ త్వరలో బంగ్లాదేశ్‌తో రాయబార చర్చలు జరపడం ఇదే క్రమంగా కాగలదు

స్థాయిలో దౌత్య సంబంధాలు ఏర్పాటుచేసుకుంటుంది.

బంగ్లాదేశ్‌కు దుర్రాజ్యసమితిలో సభ్యత్వానికి ఇరాక్ సమర్థించింది.

అబ్దుల్ బాగ్దాద్ పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాలు వెల్లడించారు.

అబ్దుల్ సమద్ ప్రకటన

ఇరాక్, ఈజిప్టు, సిరియాలతో తమ పర్యటన అదేశాలతో ఉప దేశం సంబంధాలను పటిష్టం చేయడానికి ఉద్దేశించినట్టు బంగ్లా విదేశాంగ మంత్రి అబ్దుల్ సమద్ చెప్పారు.

జనీవా వెడుతూ విమానాశ్రయంలో అయన ఈ విషయాలు చెప్పారు.

అరబ్ అధినాయకులతో తాను జరిపిన చర్చలవల్ల అయన సంతృప్తిప్రకటించారు.

కొండాలో భుట్టో దూ

రాజమండ్రి సెంట్రల్ జైలు పరిస్థితులు

మెరుగుదలకు చర్యలు: సావధాన తీర్మానంపై హోం మంత్రి హామీ

హైదరాబాద్, సెప్టెంబరు 3—

రాజమండ్రి సెంట్రల్‌జైలును సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తానని అవసరమైతే జైలుకు ఒక హౌస్ కమిటి నియమించే ప్రతిపాదనను పరిశీలిస్తానని రాష్ట్ర హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నేడు శాసనసభలో హామీ యిచ్చారు.

సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ, తదితరులు తెచ్చిన సావధాన తీర్మానంలో రాజమండ్రి సెంట్రల్‌జైలులోని రాజకీయ ఖైదీలు జైలులో తమకు కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసన మూలకంగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నట్టు పేర్కొంటూ జైలును ఒక హౌస్ కమిటీ నియమించాలని కోరారు.

ఈ తీర్మానానికి హోంమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సమాధానం చెబుతూ రాజమండ్రి సెంట్రల్‌జైలులో వున్న 1972 మంది ఖైదీలలో వందమంది నక్సలైట్సుకు శిక్షలు విధించబడినవారని, మిగిలినవారు విచారణలో వున్న ఖైదీలు అని అన్నారు.

క్రిందటి నెల మొదటి వారంలో ఈ జైలులోని నలుగురు ఖైదీలు ఆరోగ్య కారణాలపై అనువు ఆహారం ఇవ్వాలని హెచ్చు వైద్యసౌకర్యాలు కల్పించాలని కోరుతూ నిరాహారదీక్ష ప్రారంభించినట్టు మంత్రి పేర్కొన్నారు.

ప్రతిరోజు జైలులో సరఫరాచేసే ఆహార పదార్థాలను వైద్యురిత్యా పరీక్షించడానికి అక్కడి ఆహార సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించడానికి జైలు ఖైదీలలో కొందరితో ఒక కమిటీని నియమించడం జరిగిందని ఆయన చెప్పారు.

తాను రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్ళి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవలసిందని జైలు అధికారులకు ఉత్తర్వులు ఇస్తానని హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తి హామీ ఇచ్చారు.

అప్పటికి కూడా సమస్యలు సంతృప్తి చెందకపోతే జైలులోని పరిస్థితులను పరిశీలించడానికి ఒక హౌస్ కమిటీని నియమించే అంశాన్ని పరిశీలిస్తానని ఆయన వాగ్దానం చేశారు.

తొలుత శ్రీ ఎం. నాగిరెడ్డి సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ రాజమండ్రి సెంట్రల్ జైలులో పాటిస్తున్న సౌకర్యాలు అసలే లేవని ఫిర్యాదు చేశారు.

జైలులోని హరిజనులు గిరిజనులచేత పాకీపని చేయిస్తున్నారని ఆ పని చేయనానికి తిరస్కరించినవారిని తంతున్నారని శ్రీ వంకా సత్యనారాయణ ఆరోపించారు. జైలులో సెప్టిక్ లెట్రిన్స్ నిర్మించాలని నక్సలైట్ ఖైదీలను రాజకీయ ఖైదీలుగా పరిగణించి వారిని సరిగా చూడాలని కోరారు.

ప్రతిపక్ష నాయకుడు ఈ తీర్మానంపై ఇంకా మాట్లాడుతూ, జైలులోని ఖైదీలకు ఇచ్చే ఆహార పదార్థాలను జైలులో ఉత్పత్తి అయ్యే వస్తువులను అధికారులు అమ్ముకొంటున్నారని ఆరోపించారు.

హోం మంత్రి అక్కడికి వెళ్ళినా ఖైదీలు తమ కష్టాలను చెప్పుకోలేరని అందువల్ల హౌస్ కమిటీని నియమిస్తే ఖైదీలు మనసువిప్పి కమిటీ సభ్యులముందు తమ ఇబ్బందులను చెప్పుకోగలరని అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు మాట్లాడుతూ రాజకీయ ఖైదీలను సామాన్య ఖైదీలుగా చూడడం సిగ్గుచేటు అయిన విషయమని అన్నారు.

హోంమంత్రి శ్రీ నాయుడు ఇంతకు ముందు కారాగారవాసం చేసింది, లేనిది తనకు తెలియదని అయితే తాను (సభ్యుడు) అధికారంలోకి రావడంతోటే జరిగితే అయనను ఒక వారంరోజులపాటు జైలులో వుంచుతానని అనుకు అయనకు అక్కడి ఖైదీలు అనుభవించే ఇబ్బందులు, సమస్యలు, అక్కడి పరిస్థితులు తెలిసివస్తాయి శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

శ్రీ ఓంకార్ (మార్క్సిస్టు) ప్రసంగిస్తూ జైలులోని హరిజనులు గిరిజనులచేత పాకీ పని చేయించకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

శ్రీ వంకా సత్యనారాయణ హోంమంత్రి (శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చెప్పిన సమాధానాన్ని ప్రస్తావించి జైలు సూపరింటెండెంట్ తయారుచేసిన [illegible] చదువుతూ [illegible]

హోం మంత్రి [illegible] తమ ముందు [illegible] ఖైదీలు [illegible] అయిన అనీసం జైలులో ఖైదీలకు ఇస్తున్న ఆహార పదార్థాలను ఒకసారి యిచ్చి చూపడం అవసరం అని అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ, జైలు అధికారులు, హింసాహారులైన ఖైదీలకు వారానికి ఒకసారు హింసాహారం యివ్వాలని వున్నదని కాని ఖైదీలకు యిచ్చే మాంసం అధికారుల ఇళ్ళకు పోతున్నదని, పిమకలు మాత్రమే ఖైదీలకు దక్కుతున్నాయని అన్నారు.

శ్రీపతి డి. భానుతిలకం మాట్లాడుతూ శ్రీ సి. వి. కె. రావు ఇంతకుముందు జైలుకు వెళ్ళారా అక్కడి ఇబ్బందులను అనుభవించారా అని ప్రశ్నించగా, శ్రీ వంకా సత్యనారాయణ జోక్యం కల్పించుకొని శ్రీ సి. వి. కె. రావు జైలుకు వెళ్ళకపోవడం, జైలు జీవితం అనుభవించకపోవడం వల్ల జైలు జీవితం గురించి తనకు తెలియదని అంటే తాను (సభ్యుడు) అధికారంలోకి రావడంతోటే జరిగితే అయనను ఒక వారంరోజులపాటు జైలులో వుంచుతానని అనుకు అయనకు అక్కడి ఖైదీలు అనుభవించే ఇబ్బందులు, సమస్యలు, అక్కడి పరిస్థితులు తెలిసివస్తాయి శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

శ్రీ ఓంకార్ (మార్క్సిస్టు) ప్రసంగిస్తూ జైలులోని హరిజనులు గిరిజనులచేత పాకీ పని చేయించకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

శ్రీ వంకా సత్యనారాయణ హోంమంత్రి (శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చెప్పిన సమాధానాన్ని ప్రస్తావించి జైలు సూపరింటెండెంట్ తయారుచేసిన [illegible] చదువుతూ [illegible]

హోం మంత్రి [illegible] తమ ముందు [illegible] ఖైదీలు [illegible] అయిన అనీసం జైలులో ఖైదీలకు ఇస్తున్న ఆహార పదార్థాలను ఒకసారి యిచ్చి చూపడం అవసరం అని అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ, జైలు అధికారులు, హింసాహారులైన ఖైదీలకు వారానికి ఒకసారు హింసాహారం యివ్వాలని వున్నదని కాని ఖైదీలకు యిచ్చే మాంసం అధికారుల ఇళ్ళకు పోతున్నదని, పిమకలు మాత్రమే ఖైదీలకు దక్కుతున్నాయని అన్నారు.

శ్రీపతి డి. భానుతిలకం మాట్లాడుతూ శ్రీ సి. వి. కె. రావు ఇంతకుముందు జైలుకు వెళ్ళారా అక్కడి ఇబ్బందులను అనుభవించారా అని ప్రశ్నించగా, శ్రీ వంకా సత్యనారాయణ జోక్యం కల్పించుకొని శ్రీ సి. వి. కె. రావు జైలుకు వెళ్ళకపోవడం, జైలు జీవితం అనుభవించకపోవడం వల్ల జైలు జీవితం గురించి తనకు తెలియదని అంటే

కామరాజ్ ప్రకటనపై తరుణానిధి వ్యాఖ్య

మద్రాసు, సెప్టెంబర్ 3— పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ విస్తృతమైన రాష్ట్ర స్వపరిపాలన స్వాధీన కోసం తన శక్తి సామర్థ్యాలను, సాహసాన్ని వినియోగించిన పక్షంలో తాను హర్షించగలనని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

విస్తృత రాష్ట్ర స్వపరిపాలనాధికారం కోసం పోరాడడానికి డి. ఎం. కె. కు ధైర్య సాహసాలు లేవని ఒక బహిరంగసభలో శ్రీ కామరాజ్ చేసిన విమర్శపై తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, తగిన శక్తి సామర్థ్యాలు, సాహసంలేవని ఒప్పుకొంటున్నట్టు శ్రీ కరుణానిధి చెప్పారు.

అయితే ఇట్టి శక్తి సామర్థ్యాలు తనకు కలవని పాత కాంగ్రెసు నాయకుడు తనతో ఒకసారి చెప్పినట్టు శ్రీ కరుణానిధి పేర్కొన్నారు.

బొంబాయిలో టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె

హెచ్చు బోనస్ కోరుతూ

బొంబాయి, సెప్టెంబర్ 3—కనీస బోనస్ 8.33 శాతం పుచ్చుకోవాలని కోరుతూ, పెరుగుతున్న ధరలకు నిరసనగా బొంబాయిలోని రెండులక్షల టెక్‌టైల్ కార్మికులలో 60 శాతం నిన్న సమ్మె చేశారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గల గిర్నికంగార్ యూనియన్ నాయకత్వాన ఈ సమ్మె జరిగింది.

లీపా, కార్గిల్ రంగాలలో స్థావరాలు

పాక్ అధికారవర్గాల మౌనం

ఇస్లామాబాద్, సెప్టెంబరు 3— లీపా లోయలోను, కార్గిల్ రంగంలోను కొన్ని స్థావరాలు వదులుకోవడానికి పాకిస్తాన్ సమ్మతించినట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి అధికార వర్గాలు నిరాకరించాయి.

అయితే, ఈ రెండు రంగాలలోను వాస్తవ పరిస్థితి వచ్చే సోమవారంనాడు తెలుస్తుంది. ఆ రోజున జమ్మూ, కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖను ఉభయదేశాలు గుర్తించడం జరుగుతుంది.

మొన్న ఢిల్లీలో ఇండియా, పాకిస్తాన్ అధికారుల సమావేశంలో ఈ రెండు రంగాలలోను స్థావరాలను ఖాళీచేయడానికి పాకిస్తాన్ సమ్మతించిందని అంటున్నారు.

కార్గిల్‌లో కడచిన యుద్ధంలో పాకిస్తాన్ కొన్ని స్థావరాలను కోల్పోయింది.

170 లక్షల గ్రామీణ ప్రజకు ఉపాధి కల్పన

భారత వ్యవసాయ పరిశోధన సంస్థ పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3—

మూడు సంవత్సరాలలో 170 లక్షల మంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించి, మూడు రెట్లు వ్యవసాయ ఉత్పత్తులనుపెంచే ఒక నూతన పథకాన్ని భారత వ్యవసాయ పరిశోధన మండలి రూపొందిస్తున్నది.

ప్రస్తుతం ఒకే పంట పండిస్తున్న 700 లక్షల హెక్టార్లలో సంవత్సరానికి మూడు లేక నాలుగు పంటలు పండించడం ద్వారా ఈరెండు లక్ష్యాలుసాధించవచ్చునని సంస్థ నివేదిక తెలియచేసింది.

సంస్థకు చెందిన డాక్టరు షేర్‌సింగ్ జైన్స్ ప్రారంభించిన "అనేక పంటలు పండించే" ఈ పద్ధతి, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకు ఒక ఆశాజ్యోతి అని నివేదిక తెలిపింది.

అంధ్రయూనివర్సిటీ సైన్సు కాలేజి విద్యార్థి సంఘం

విశాఖపట్నం, సెప్టెంబరు 3—విద్యార్థులు తమకు గల అవకాశాలను సద్వినియోగం చేసికోవాలని వైస్-అడ్మిరల్ ఎస్. కృష్ణన్ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని సైన్సు కళాశాల సంఘానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, తమకు సవాళ్ళుగావున్న విపరీత సమస్యలను విద్యార్థులు గమనించాలన్నారు.

ఇద్దరు పిల్లలు హత్య: తల్లి ఆత్మహత్య

కోడకోడ, సెప్టెంబర్ 3—

ఇక్కడికి సమీపాన హోరోల్ దగ్గర ఒక చెరువులో 28 సంవత్సరాల వయస్సుగల ఒక గర్భిణీ స్త్రీ, ఆమె నలుగురి పిల్లలలో ఇద్దరి శవాలు నిన్న కనుగొనబడ్డాయి. కుటుంబ కలహం కారణంగా ఆ స్త్రీ తన పిల్లలను చెరువులో ఎడవేసిన తర్వాత ఆత్మహత్య చేసికొన్నట్టు అనుమానిస్తున్నారు.

పార్టీ పటిష్ఠతకోసం క్షాళన కార్యక్రమం

కాంగ్రెస్‌లో కులతత్వం ప్రబలుతున్నట్టు మాజీ మంత్రి శ్రీ హనుమంతయ్య ఆరోపణ

బెంగుళూరు, సెప్టెంబరు 3—

పార్టీలోని కొందరు అనుసరిస్తున్న కులతత్వం, దురలవాట్లు, ప్రమాణాల పతనం వల్ల కాంగ్రెస్ పట్ల ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతున్నదని మాజీ రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్య అన్నారు.

'ప్రస్తుత పరిస్థితి గురించి నా అంతరాత్మ ఇది' అని ఆయన ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తరువాత నిన్న పత్రికలవారితో చెప్పారు.

'ఇళన కార్యక్రమం' ద్వారా కాంగ్రెసును ప్రజలలో పటిష్ఠం చేయవలసిన అవసరం వున్నదని తాను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో చెప్పినట్టు ఆయన వెల్లడించారు.

మంత్రివర్గంలో ఎవరికి సామర్థ్యం లక్షణాలు లేవని కాని, అంతమాత్రంచేత అలక్షణాలు లేనివారు అసలు లేరని కానితాను చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

మంత్రివర్గంలో లేని వారిలో కూడా ఈ లక్షణాలు వుండవచ్చు అని ఆయన అన్నారు.

తన "ఇళన కార్యక్రమం" ఎవరో ఒక వ్యక్తికి, లేదా ఒక వర్గానికి ఉద్దేశించినది కాదని, పై ధోరణులను నిరూపించడానికి ప్రజాభిప్రాయం స్పష్టంకడం తప్ప అభిమతమని ఆయన అన్నారు.

ఇళన కార్యక్రమంలో పి. సి. సి. అధ్యక్షుని సహాయం కోరనున్నారా అని ప్రశ్నించగా, పి. సి. సి. అధ్యక్షులు లేదా ముఖ్యమంత్రి సహకారం కూడా అవసరమని ఆయన అన్నారు.

ఇళన కార్యక్రమంలో నిజమైన కాంగ్రెస్ వాది ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు.

పార్టీలోని ఉన్నత వర్గాల దుష్ప్రవర్తన గత కొద్ది నెలలుగా చర్చలు జరుగుతున్నదని ఆయన అన్నారు.

తనతో ఏకాభిప్రాయం కలిగిన వారి పేర్లు చెప్పి డిందడానికి ఆయన తిరస్కరించారు.

కులతత్వం, దురలవాట్లు, ప్రమాణాల పతనం వంటి దోరణులకు వ్యతిరేకంగా తాను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వద్దకు రాయబారాలు నడుపుతానని, బహిరంగసభలలో ప్రసంగిస్తానని ఆయన తన భవిష్యత్ కార్యక్రమం గురించి చెప్పారు.

తాను ఎవరి గురించి వ్యక్తిగత ఆరోపణలు చేయబోనని ఆయన అన్నారు.

తనపై చర్య గైకొనవలసింగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళవలసిన పనిలేదని పి. సి. సి. కార్యవర్గ సర్వసభ్య సమావేశాలు ఏర్పాటుచేసి తన ప్రకటనలను పరిశీలించవచ్చునని శ్రీ హనుమంతయ్య పేర్కొన్నారు.

లేదా ముఖ్యమంత్రి రెజిస్టెడ్ పార్టీ సమావేశమైన ఏర్పాటు చేయవచ్చునని ఆయన ఏపరిచారు.

ఈ చర్యలవల్ల ఇళన కార్యక్రమం ప్రారంభించినందుకు తనపై చర్య గైకొనమనే వారి సంఖ్య తేలుతుందని ఆయన అన్నారు.

మంత్రివర్గానికి అనుకూలంగా, వ్యతిరేకంగా అభిప్రాయాలు ఏర్పడినవి. ఈ విషయంలో ఒక నిర్ణయం చేయవలసినది రెజిస్టెడ్ పార్టీ, లేదా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అని ఆయన అన్నారు.

"వీరేంద్రపాటిల్‌తో చర్చలు జరపలేదు"

తాను మైసూరు పాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరేంద్రపాటిల్‌తో సమావేశమైనట్టు వచ్చిన ఆరోపణ అసత్యపూరితమైనదని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గంలో తనను చేర్చుకొనడానికి వ్యతిరేకించింది. సిండికేటు, అని అందువల్ల పాత కాంగ్రెస్ నాయకులను కలుసుకొనే ప్రశ్న లేదని ఆయన అన్నారు.

మార్క్సిస్టులతో తిరిగి పొత్తు

కేరళ ముస్లింలీగ్ నాయకుని బెదరింపు

మలప్పురం, సెప్టెంబర్ 3— ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకి తంగళ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, తమ వాళ్ళు శ్రేయస్సు దృష్ట్యా అవసరమైతే మార్క్సిస్టు పార్టీతో తిరిగి పొత్తు తుదుచ్చుకొనడానికి తాము సందేహించబోమని స్పష్టంచేశారు.

ఏదో ఒక సాటుతో ముస్లింలీగ్‌ను నాశనం చేయగలమని ఎవరైనా భావిస్తే అది పిచ్చి ప్రపంచ మాత్రమే కాగలదని, తమ పార్టీ శ్రేయస్సుకోసం అవసరమైతే మార్క్సిస్టులతోకూడా ఎవరితోనైనా చేతులు కలుపడానికి తాము వెనుకాడబోమని శ్రీ తంగళ్ ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

శ్రీ ఎ. ధర్మలింగం

మద్రాసు, సెప్టెంబర్ 3— తమిళనాడు వ్యవసాయ మంత్రిగా శ్రీ ఎ. ధర్మలింగం నిన్న ప్రమాణ స్వీకారం చేశారు.

బంగ్లాదేశ్‌కు పాక్ గుర్తింపు తర్వాతనే సైన్యం ఉపసంహరణ

సోషలిస్టు నాయకుల సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— కాశ్మీర్‌లో సమితి పరిశీలకుల సమస్య, బంగ్లాదేశ్ గుర్తింపు అంశాలు తెలిసి తదువాతనే సైన్యం ఉపసంహరణ జరపాలని సోషలిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

సైన్యం ఉపసంహరణ సమస్యపై ప్రతిష్ఠంభన పరిష్కారానికి జరిగిన ఇండో-పాక్ అధికారుల సమావేశంలో తాత్కాలిక ఒప్పందం మాత్రమే జరిగిందని సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మధుదండావతే, లోక్‌సభలో పార్టీ నాయకుడు శ్రీ సమర్ గుహ దిల్లీలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ వాస్తవాన్ని గుర్తించడానికి బదులు, పాకిస్తాన్ సమితిలో సభ్యత్వంపై వీటో చేయవలసిందిగా చైనాను ప్రోత్సహించిందని వారు అన్నారు.

బంగ్లాదేశ్‌కు ఈజిప్ట్ గుర్తింపు సమస్య

కయిరోతో శ్రీ అబ్దుస్ సమద్ చర్చలు

కయిరో, సెప్టెంబర్ 3— బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుస్ సమద్ మొన్న ఇక్కడకు వచ్చారు.

బంగ్లాదేశ్‌ను ఈజిప్టు గుర్తించడంగురించి ఆయన నిన్న రెండు పర్యాయాలు ఈజిప్టు తాత్కాలికవిదేశాంగమంత్రితో చర్చించారు.

ఈజిప్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి డాక్టర్ జమ్జుతోకూడా ముఖ్యాంశ పూర్వకంగా చర్చలు జరిపినట్టు బంగ్లా విదేశాంగ మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బదిలీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 3— సెలవు అనంతరం శ్రీ అర్. విఠల్‌రావు ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శిగా శ్రీ ఇ. వి. రాంరెడ్డి స్థానే పదవీ స్వీకారం చేశారు.

శ్రీ ఇ. వి. రాంరెడ్డి, శ్రీ కె. వి. లాల్ స్థానంలో రెవిన్యూ బోర్డు అయిదవ సభ్యునిగా నియమితులవుతారు.

శ్రీ కె. వి. లాల్‌కు రెవిన్యూ బోర్డు వాలుగవ సభ్యునిగా ప్రమోషన్ లభించింది.

హైదరాబాద్ సర్కిల్ రూరల్ వాటర్ సప్లయ్ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ ఎస్. కృష్ణారావు పబ్లిక్ హెల్త్ శాఖలో తాత్కాలికంగా చీఫ్ ఇంజనీర్‌గా ప్రమోట్ అయ్యారు.

గిండీ దుర్ఘటనతో మృతుల సంఖ్య ఏడుకు పెరుగుదల

మద్రాసు, సెప్టెంబర్ 3— గిండి ఇంజనీరింగ్ కాలేజి అడిటోరియం కప్పు మొన్న కూలిపోగా మరణించినవారి సంఖ్య నిన్న రాత్రికి ఏడుకు పెరిగింది. మరొక వ్యక్తి గాయాలు అనుమత్రలో మరణించాడు. మరి ఆరుగురు అనుమత్రలో ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు.

అలహాబాద్ మేయర్‌గా సోషలిస్టు పార్టీ అభ్యర్థి ఎన్నిక

అలహాబాద్, సెప్టెంబరు 3— అలహాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా సోషలిస్టు పార్టీ (రాజ్‌నారాయణ్ వర్గం) అభ్యర్థి శ్రీసత్యప్రకాశ్ మాలవీయ ఎన్నికైనారు. అయిన తనసమీప ప్రత్యర్థి శ్రీఅమలేష్ రు మాల్ బెనర్జీ (కాంగ్రెసు) ఓడించారు.

60 మంది సభ్యులుగల మున్సిపల్ కార్పొరేషన్‌లో సోషలిస్టు పార్టీ సభ్యులు ఏడుగురు మాత్రమే వున్నారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 3— శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రదేశ్ కాంగ్రెసు అధికార దినపత్రిక "ఆంధ్ర జనత" సంపాదకుడుగా నియమితులైనారు.

సమాచార మూడు దినాల్లో రాజకీయ జీవితంకం శ్రీ రాజగోపాలరావు ఇటీవలి వరకు విజయవాడ మునిసిపల్ కౌన్సిలర్‌గా, 1968 పూర్వం బాలాలాం వరకు కమ్యూనిస్టు పార్టీ అధికార దినపత్రిక "ఏకాలాంధ్ర" సంపాదకుడుగా వున్నారు.

ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే భూకమతాల పరిమితి బిల్లు

ఇది కేంద్ర నాయకులను సంతోషపరచడానికే రూపొందించారని శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 3—

కొన్ని కులాల సడుములు విరుగగొట్టడానికి, కొందరు కేంద్ర నాయకులను సంతోషపరచడానికి రూపొందించిన భూ కమతాల పరిమితి బిల్లును మంత్రులలో యాభై శాతానికి పైగా అంగీకరించడంలేదని, మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ అన్నారు.

బాలాలం తర్వాత శ్రీ తిమ్మారెడ్డి నేటి ఉదయం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, మంత్రులు, శాసనసభ్యులు "తేనెలో పట్టిన ఈగల్లా తన్నుకుంటున్నట్టు" చెప్పారు.

ఓట్లుతొలిపబంధనలను అయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మూలు వర్గీకరణ, నష్టపరిహారం ప్రస్తావిస్తూ, "పిచ్చికి కూడ ఒక పద్ధతిపుంటాలని" అన్నారు.

రైతుల హక్కులను హరింపజేసి, ఆర్థిక వ్యవస్థను తారుమారు జేసే ఈ విధమైన శాసనాలను ప్రవేశపెట్టే సందర్భంలో తమ భావాలను వివరించడానికి, స్వేచ్ఛగా ఓటు చేయడానికి శాసనసభ్యులకు అనుమతి ఇవ్వాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రాష్ట్రం మొత్తం తీవ్ర జలాన్ని ఎదుర్కొంటున్నదని, ఇది కూడ సోషలిస్టు లక్షణమేనని. ఇప్పటి వరకు రాయలసీమ మాత్రమే కరవును ఎదుర్కొంటు వుండేదని ఆయన అన్నారు.

పరిస్థితిని తట్టుకోడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయిన రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో కొందరిని సంతోషింపజేయడానికి ఈ చట్టాన్ని తీసుకు వస్తున్నదని ఆయన విమర్శించారు.

కేంద్రం, కాంగ్రెసు అధిష్ఠానవర్గాల నియంతృత్వ వైఖరిని ఆయన ఏపరిస్తూ, రాష్ట్రాలపై ఎక్కువ పత్తిడి తేరాదని అన్నారు. రాజకీయపార్టీగా కాంగ్రెసు కేవలం సలహామాత్రచే ఇవ్వాలన్నారు. ఈ రోజులలో ప్రజాస్వామ్యానికి, విధేయత్వానికి సమస్య లేదా తెలియడం కష్టంగా వుందని ఆయన అన్నారు.

"పిచ్చి పట్టిరింది అనుపంటే రోకలి తలకు చుట్టుకుంటా అంటున్నట్టు చేస్తున్నది ఈ ప్రభుత్వం" అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

ప్రభుత్వం ఒక పెద్ద భూస్వామి అని, తనవద్ద బంజరు భూములను అది మొదట పంచిపెట్టాలని ఆయన అన్నారు.

కాకినికొట్టి గడ్డలను వేసి పుణ్యం కట్టుకొంటాం అంటే, ఇలా భూకమతాలు తగ్గించవలసుకుంటే రైతులు వారి కిష్టంవచ్చిన వాడికి భూమి ఇవ్వనివ్వండి' అని శ్రీరెడ్డి అన్నారు.

ఇటువంటివి, ఆస్తులు, భూములు, స్త్రీలను తీసుకుని పంచిపెట్టే చౌరవాటుదార్లకే సాధ్యం అని ఆయనఅన్నారు. పంచిపెట్టే మహాషాను చూస్తానుగదా' అని ఆయనఅన్నారు.

దుర్భిక్ష పరిస్థితులను పరిశీలించడానికి రాష్ట్రసంతటా పర్యటించవలసినట్టు ఆయన చెప్పారు. దీనివల్ల రైతులకు వచ్చేసష్టాన్ని గురించి కూడా ప్రజలకు వివరించగలనని ఆయన అన్నారు.

ఇదివరకటి పత్రికా గోష్ఠి తర్వాత ఇంతకాలం మౌనంగా ఎందుకు మరణించారు. అన్నారని, ఆయన సమాధానం చెప్పారు.

ప్రశ్నించగా "అది చెప్పలు పట్టేవాడు దాగా అర్థం చేసికుంటాడు. మొదట మనసుపెట్టి, చేపట్టి తన్న తర్వాత దాన్ని బుట్టలో పేస్తాం. అలాగే నేను కూడా ఈ చేపట (ప్రభుత్వాన్ని) గాలాన్ని కూడ లాగినదాకా అవకాశం ఇవ్వాలనుకొన్నాను. "వెయిట్ అండ్ సీ" అని ఆయన జవాబిచ్చారు.

కమ్మ, రెడ్డి, రాజు, తెలగ కులాలవారి సడుములు విరుగగొట్టడానికే ఈ బిల్లు ఉద్దేశించినదన్నారు.

"పశులకు హాయిగా కాపడానికి ప్రజలను అడ్డేసు తెస్తున్నారు. పెద్ద మొత్తాలు ఖర్చు చేస్తున్నారనే ఇటీవల ఘాటంస్కరణలకు మద్దతుగా వివిధ జిల్లాలో జరిగిన సమావేశాలలో శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

మీ సభలకు శ్రోతలు రావడంలేదన్న మాట నిజమేనా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ తిమ్మారెడ్డి పై సమాధానం చెప్పారు.

ఆ సమస్యల నిర్వహణకు ఎంత మొత్తం ఖర్చు చేసింది వివరాలు తనవద్ద వున్నాయని అయన చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, "నేను శ్రీ హనుమంతయ్యను అనుసరించడమేమి, అయన నన్ను అనుసరించడమేమి చేసి చూడాలని" అన్నారు.

కేంద్రనాయకులు ఒకరు సమాజంలోని ఒక ఆంధ్రదేశపు స్త్రీని అవమానించారని. దీనికి ప్రతిగా గౌరవనీయమైన ప్రజలు అతనిచే క్షమాపణ చెప్పించే వరకు ఆందోళన చేయాలని శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఒక మహిళా నాయకురాలిపై ఆరోపణలు చేయడానికి మన రాష్ట్రానికి చెందిన కొందరు పార్లమెంటు సభ్యులు ఒక కేంద్ర నాయకునివద్దకు వెళ్ళగా, ఆయన ఆంధ్ర రాష్ట్ర మహిళల ప్రవర్తనపై దాడి జరిపారని శ్రీ తిమ్మారెడ్డి నేటి పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ప్రతి ఆంధ్ర మహిళ ప్రవర్తనపైన ఆ కేంద్ర నాయకుడు వ్యాఖ్యానించడం అనుచితమని శ్రీ తిమ్మారెడ్డి ఉద్వేగంలో అన్నారు.

ఆ నాయకుడు తన మాటలను ఉపసంహరించుకునేలా చేసి, క్షమాపణ చెప్పించాలని శ్రీ రెడ్డి అన్నారు.

1972 సెప్టెంబర్ 4 సోమవారం
శ్రీ పరీభవి నామ సంవత్సర
శ్రావణ బహుళ ద్వాదశి
ద్వాదశి: రా॥ 11.38
నక్షత్రము: ఉ॥ 6.48
వర్జ్యం: మ॥ 2.40 నుండి 4.16 వరకు

1972 సెప్టెంబర్ సమంగళవారం
శ్రీ పరీభవి నామ సంవత్సర
శ్రావణ బహుళ త్రయోదశి, త్రయోదశి:
రా॥ 11.02, నక్షత్రము: ఉ॥ 6.35
వర్జ్యం: రా॥ 7.31 నుండి 9.08 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అమెరికా విమానంచే భారత గగనతలం అతిక్రమణ

ప్రభుత్వ వైఖరిపట్ల రాజ్యసభలో సభ్యుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— అమెరికా వైమానిక దళానికి చెందిన విమానం ఒకటి 107 మంది అమెరికా నౌకాయాన సభ్యులతో భారత భూభాగం మీదుగా ప్రయాణించేదానికి ప్రదర్శించినప్పుడు ప్రభుత్వం తగిన చర్యతీసుకోనందున మొన్న రాజ్యసభలో సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

విమానయానశాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్ ఒక ప్రకటనచేస్తూ, ఆ విమానం షెహానూనుంచి కాంచాక్ మీదుగా వస్తుందని, దానిని బలవంతంగా దారిమళ్ళించి పంపేయడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర పరాలద్వారా అమెరికా అధికారులకు తెలియజేసినట్టు చెప్పారు. కాని, సభ్యులకు తీవ్రతకు సంతృప్తి కలిగించలేదు.

ఎస్. ఎస్. మన్యాల్ మాట్లాడుతూ, అమెరికా నుంచి ఎందుకు క్షమాపణ కోరలేదని ప్రశ్నించారు. అమెరికాకు గట్టి హెచ్చరిక ఎందుకు తెలియజేయలేదని శ్రీ కృష్ణకాంత్ అన్నారు. శ్రీ టాంకీ గుప్తా మాట్లాడుతూ ఆ సంఘటన ద్వారా కాలం సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించారని. ఆ విమానాన్ని స్వ

'కనీస బోనస్ 8.33 శాతం'

ప్రకటించాలని ప్రభుత్వానికి పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం విజ్ఞప్తి

తాత్కాలిక నివేదిక సమర్పణకు సమీక్ష సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2— కార్మికులకు కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని కార్మిక మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సభ్యులు నేడు దాదాపు ఏకగ్రీవంగా కోరారు.

బోనస్ సమీక్ష సంఘం తన తాత్కాలిక నివేదికను త్వరలో సమర్పించకపోతే ఖాడిల్కర్ సూత్రం అని చెప్పి తాత్కాలిక సూత్రాన్ని, 1971-72 బోనస్ కోసం పెద్ద ఎత్తున ఆందోళననివారించడానికిగాని, కార్మికులు సని నిలుపుదల చేయకుండా ఉండడానికిగాని, అమలు జరపాలని వారు హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వ యజమాన్యం క్రింద ఉన్న సంస్థలలోని కార్మికులకు బోనస్ చెల్లించాలని కూడా సభ్యులు కోరారు.

సంప్రతింపు సంఘ సమావేశానికి కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ అధ్యక్షత వహించారు. బోనస్ సమీక్ష సంఘం తాత్కాలిక నివేదిక అందకముందే బోనస్ సమస్యపై ముందుగా తీర్పు చెప్పడం ప్రభుత్వానికి ఇష్టంలేదని శ్రీ ఖాడిల్కర్ చెప్పినట్టు తెలుస్తున్నది. బోనస్ సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదని అయన సభ్యులకు హామీ యిచ్చారు.

పారిశ్రామిక శాంతిని కాపాడవలసిందని అయన కార్మిక నాయకులకు విజ్ఞప్తి చేశారు. సమీక్ష సంఘం బోనస్ విషయం పరిశీలిస్తుండగా ఆందోళన పడవలసిన అవసరంలేదని ఆయనఅన్నారు.

ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యం పెంచాలన్న కోర్కె విషయం ప్రస్తావించి, ఆ విషయంలో తమ మంత్రిత్వశాఖ చేయగలిగింది ఏమీ లేదని అది పరిష్కరించవలసిందంటే ఆర్థిక మంత్రిత్వశాఖ అని శ్రీ ఖాడిల్కర్ చెప్పారు.

బోనస్ సమీక్ష సంఘం సమావేశం

బొంబాయి, సెప్టెంబరు 2— కనీస బోనస్ సమస్యపై తాత్కాలిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి తమ సంఘం సమర్పిస్తుందని సమీక్ష సంఘం చైర్మన్ డాక్టర్ బి. కె. మదన్ నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడ జరిగిన సంఘ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ మదన్ ఈ విషయం చెప్పారు.

రేపు కూడా చర్చలు జరుగుతాయని మినహా ఇతరంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు.

తాత్కాలిక నివేదిక తయారు చేయబోతున్నామని, రేపు తయారు చేస్తామని సంఘంలోని కార్మిక ప్రతినిధులు శ్రీ సతీష్ లూంబా, శ్రీ మహేష్ దేశాయ్ విలేకరులకు తెలియ జేశారు.

కనీస బోనస్ నిర్ణయించడమే కాకుండా అది ఎవరికి వర్తింపజేయాలి, ఎప్పటి నుంచి వర్తింపజేయాలి అన్న విషయాలపై సిఫారసులు కూడా ఆ నివేదికలో ఉంటాయని వారు చెప్పారు.

తాత్కాలిక నివేదిక ఏకాభిప్రాయంగా ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు ఏకగ్రీవంగా ఉండేటట్టు చేయడానికి ప్రయత్నిస్తున్నామని వారు చెప్పారు.

లైసెన్స్‌ల విధానం

శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— 'ఉప్పుడి రంగం విధానాన్ని గురించి, పారిశ్రామిక విధానం తీర్మానాన్ని తిరిగి రూపొందించే విషయమై ప్రస్తుత పరిశీలన దృష్ట్యా ఉదారంగా లైసెన్స్‌లు ఇచ్చే విధానాన్ని" ప్రస్తుతానికి నిలిపివేసినట్టు పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీసి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆర్థికశాస్త్రవేత్తల హోరాహోరీ సభ్యులతో ఇష్టాగోష్ఠి చర్చలలో అయన ఈ విషయాలు వెల్లడించారు.

ఇప్పుడు లైసెన్సులు అవసరంవున్న రంగాలకే ఇవ్వడం జరుగుతుందని అయన చెప్పారు.

1974లో ఇండియాచే మొదటి ఉపగ్రహం ప్రయోగం

బ్యాంకాక్, సెప్టెంబర్ 3— ఇండియా మొదటి ఉపగ్రహాన్ని 1974 లో భూమి కక్ష్యలోనికి ప్రయోగిస్తుంది. ప్రయంబంలో ఉపగ్రహాలను ప్రయోగించే విదేశాలలో ఇండియా 11 వ దేశమవుతుంది.

250 కె. జి. ల బరువుండే ఈ ఉపగ్రహాన్ని ఇండియాలో తయారైన నవరికరాలతో భారత శాస్త్రవేత్తలే తయారు చేస్తున్నారు.

అయితే దీనిని సోవియెట్ యూనియన్‌తో రష్యా రాకెట్‌లో ప్రయోగిస్తారని భారత ఎలెక్ట్రానిక్ కమిషన్ అధ్యక్షులు శ్రీ ఎమ్. జి. కె. మీనన్ చెప్పారు.

సింగపూర్‌లో ప్రధాని లీ పార్టీకి ఘన విజయం

సింగపూర్, సెప్టెంబర్ 3— సింగపూర్ జనరల్ ఎన్నికలలో మొత్తం 65 స్థానాలను ప్రధాని లీకువాన్‌యూకు చెందిన పీపుల్స్ యాక్షన్‌పార్టీ గెలుచుకొన్నది.

మొత్తం ఓట్లలో నూటికి 70 వంతుం మంది ఆ పార్టీకి ఓటుచేశారు.

మొత్తం ఓటర్లలో నూటికి 80 మంది నిన్న పోలింగులో పాల్గొన్నారు.

12 లక్షల మంది ప్రేక్షకులు

మ్యూనిక్, సెప్టెంబరు 3— ఒలింపిక్ క్రీడోత్సవాలను మొదట ఆదివారం లో 12 లక్షలమంది తిలకించారు.

వీరిలో ఫుట్‌బాల్ పోటీలను చూసిన వారి సంఖ్య మూడు లక్షలు. పెంటాథ్లన్, జిమ్నాస్టిక్స్ పోటీలను 1.65 లక్షల మంది, 1.08 లక్షలమంది చూశారు.

పాకిస్తాన్‌లో 175 ప్రయివేట్ కాలేజిల జాతీయకరణ

వెయ్యిమంది క్రైస్తవుల అరెస్టు

రావల్పిండి, సెప్టెంబరు 3— పాకిస్తాన్ ప్రభుత్వం మొన్న 175 ప్రయివేటు కాలేజిలను జాతీయం చేసింది.

ఈ కాలేజీల జాతీయకరణకు నిరసనగా ఆందోళన చేస్తున్న క్రైస్తవుల అరెస్టులు కొనసాగుతున్నాయి.

రావల్పిండిలో ఇంతవరకు వెయ్యిమంది క్రైస్తవులను పోలీసులు అరెస్టు చేసినట్టు పాకిస్తాన్ క్రిస్టియన్ లీగ్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్ లోబో తెలియజేశారు.

క్రైస్తవులు గత బుధవారంనాడు జరిపిన ఉరేగింపుపై పోలీసులు కాల్పులు జరుపగా ముగ్గురు మరణించారు. 60 మంది గాయపడ్డారు. ఆ తరువాత అరెస్టులుప్రారంభమైనాయి.

అమెరికా యుద్ధనౌక దగ్ధం

థాన్‌హోవా తీరంలో

లోక్యో, సెప్టెంబర్ 3— థాన్‌హోవా తీరంలో వున్న ఒక అమెరికా యుద్ధనౌకను ఉత్తర వియత్నాం సాయుధదళాలు గత బుధవారంనాడు ధ్వంసంచేసినట్టు వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

థ్వాన్ నగరంపై కమ్యూనిస్టుల దాడి

సైగాన్, సెప్టెంబరు 3— దక్షిణ రాష్ట్రంలోని థ్వాన్ నగరంపై నిన్న కమ్యూనిస్టులు దాడిచేసిన సందర్భంలో జరిగిన పోరాటంలో 29 మంది కమ్యూనిస్టులు మరణించారని దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి ప్రకటించారు.

థ్వాన్ నగరం రెండు నెలలపాటు కమ్యూనిస్టు సేనల స్వాధీనంలో వున్న తరువాత గత జూలైలో దక్షిణ వియత్నాం సైనికులు తిరిగి ఆక్రమించుకున్నారు. అమెరికా విమానాలు ఆ నగరంలో నగభాగాన్నినాశనం చేశాయి.

పది నిమిషాల సేపు లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2— మంత్రి గె రుహాజరు కారణంగా లోకసభ నేటి మధ్యాహ్నం పది నిమిషాలపాటు వాయిదా పడింది.

కడచిన వారం న్యూఢిల్లీలో జరిగిన ఇండో — పాక్ అధికారుల సమావేశంపై చర్చ జరగవలసివుండగా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌గాని, డిప్యూటీ మంత్రిగాని సభలో లేరు.

ఓటర్ల కనీస వయస్సు తగ్గింపు ప్రతిపాదన

ప్రభుత్వం ఇంకా ఏటు నిర్ణయం గైకొనని స్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— ఓటర్ల కనీస వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించే విషయంలో ప్రభుత్వం ఇంకా ఏటువంటి నిర్ణయం గైకొనలేదని నేడు లోకసభలో వెల్లడించారు.

పెక్కు దేశాలలో ఓటర్ల కనీస వయస్సు 21 సంవత్సరాలు వున్నదని, కొన్ని దేశాలలో 20 సంవత్సరాలు వున్నదని న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ నితిరాజ్‌సింగ్ చౌదురి లోకసభలో చెప్పారు.

కొంతకాలంక్రితం జరిగిన స్పీకర్ల సమావేశంలో ఈ కనీస వయస్సును 20 సంవత్సరాలకు తగ్గించాలని సిఫార్సు చేయడం జరిగిందని, ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోవుందని ఆయన అన్నారు.

సివిల్ కోర్టుల బిల్లుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2— న్యాయశాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ సివిల్ కోర్టుల బిల్లును రెండు గంటల చర్చ అనంతరం నేడు శాసనసభ ఆమోదించింది.

ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడంకోసం ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలంటూ శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు, శ్రీ సి.వి. కె. రావు ప్రతిపాదించిన సవరణను సభ త్రోసిపుచ్చింది.

సమితిలో బంగ్లా ప్రవేశంపై చైనా వీటో

సోవియెట్ రష్యా వారపత్రిక విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 3— ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య సుహృద్భావ పూర్వకమైన సంబంధాల అభివృద్ధికి చైనా దోహదంచేయడం లేదని, ఉపఖండంలో ఈ దేశాల మధ్య సంబంధాలను క్షీణింపచేయడానికి అన్ని అవకాశాలను చైనా ఉపయోగించుకుంటున్నదని సోవియెట్ రష్యా వార్త పత్రిక "న్యూటైమ్స్" వ్యాఖ్యానించింది.

సమితిలో బంగ్లాదేశ్ ప్రవేశంపై వీటో చేయడం ప్రపంచంలోని అన్ని దేశాలకు సమితిలో సభ్యత్వం ఇవ్వాలనే సూత్రానికి విరుద్ధమని కూడా ఆ పత్రికలో ప్రచురించిన వ్యాసంలో నిరసించింది.

మౌలానా భాషానీ ఖండన

తంగిల్, సెప్టెంబర్ 3— భద్రతా సంఘంలో చైనా చర్యలవలన బంగ్లాదేశ్, చైనా ప్రజలమధ్య స్నేహసంబంధాల అభివృద్ధికి అవకాశాలు లేకుండా పోయాయని నేషనల్ అవామీపార్టీ అధిపతి మౌలానా భాషానీ మొన్న పేర్కొన్నారు.

సమితిలో బంగ్లాదేశ్ ప్రవేశంపై చైనా వీటో ప్రయోగాన్ని తాను తీవ్రంగా నిరసిస్తున్నానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మౌలానా భాషానీ చైనా అనుకూల భావాలుగలవారు.

కర్ణాటకగా మైసూరుకు తిరిగి నామకరణం

త్వరలో కేంద్ర ప్రభుత్వం బిల్లు

గదగ్, సెప్టెంబర్ 3— మైసూరు రాష్ట్రానికి కర్ణాటక అని తిరిగి నామకరణం చేయాలన్న శాసనసభ నిర్ణయాన్ని అమలు పరచడానికి వీలుగా పార్లమెంట్‌లో ఒక బిల్లును ఆమోదించే విధిమేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ తనకు తెలియజేసినట్టు మొన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ వెల్లడించారు.

మైసూరు రాష్ట్రం పేరును మార్చాలన్న ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకిస్తూ వచ్చిన తాను ప్రజాభిమతాన్ని గౌరవించి, శాసనసభలో బిల్లు పెట్టవలసివచ్చినట్టు శ్రీ ఉర్స్ తెలియజేశారు.

తమ అభిలషణీయమైన దృఢ విశ్వాసంతో రాష్ట్రంలో తన పార్టీకి ప్రజలు ప్రభుత్వాధికారాన్ని అప్పగించినట్టు ఆయన ప్రకటించారు. ప్రజాభిమతాన్ని శిరసావహించడం తన విధి అని శ్రీ ఉర్స్ అభిప్రాయపడ్డారు.

మిగులు భూములకు పేదలనుంచి ధర వసూలు చేయరాదని సభ్యుల సూచన

(1 వ పేజీ తరువాయి)

కూడా పరిమితి విధించడం న్యాయంకాదని అయన అన్నారు.

మధ్య తరగతి రైతుల పరిస్థితి కార్మికులకంటె హీనంగా వున్నదనీ, వారి సంగతి ఎందుకు పట్టించుకోరు? అనిఆయన ప్రశ్నించారు.

భూమి ఇచ్చిన పేదలకు నేత్యం చేసుకొనడానికి అవసరమైన ఆర్థిక వసరులు ఏర్పాటు చేయాలని శ్రీ రంగదాస్ కోరారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు మాట్లాడుతూ ఈ బిల్లు ప్రగతి పథంలో వున్నదని అన్నారు.

పేదలకు ఆర్థిక వసరులు

మిగులు భూమిని పేదలకు కేటాయించినప్పుడు వారికి అవసరమయిన ఆర్థిక వసరులు కూడా ఏర్పాటు చేయాలని, నష్టపరిహారం భూములు పొందినవారి నుంచి రాబట్టుకొనడం సమంజసంకాదని ఆయన అన్నారు.

ప్రాంతీయ సంఘం చేసిన సవరణలు పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. భూ సంస్కరణలు అమలు జరపడంలో సమస్య తీరదని, స్వయం పోషకంలేని కుటుంబాల సంఖ్య ఎక్కువగా వున్నదని, అందువల్ల యావత్తు సమాజం ఆర్థిక వ్యవస్థను పరిశీలించి, అవసరమైన హద్దులు తీసుకొని రావాలని శ్రీ భాస్కరరావు కోరారు.

ఈ బిల్లువల్ల స్వయం పోషక రైతుల సంఖ్య పెరుగుతుందని శ్రీ ఎల్ల గోపయ్య (కాం) అన్నారు.

ఢిల్లీ ఒకలో మూసపోసి ఈ బిల్లు సుప్రీం కోర్టుపై దుర్దారని శ్రీ చీకటి పరశురామ నాయుడు విమర్శించారు. పృత్తి వ్యాపారాలమీద అధారపడి వుండేవారి ఆదాయంపై పరిమితి విధించకుండా రైతుల భూములపై పరిమితి విధించడం అన్యాయమని అయన అన్నారు.

ఈ బిల్లు మేజర్, మైనర్ కమతాలవల్ల వివక్ష చూపెడుతున్నదని శ్రీ పరశురామ నాయుడు ఆరోపించారు.

సామాజికోపేతమైన ఈ బిల్లును కట్టుదిట్టంగా అమలు జరపాలని శ్రీ నిమ్మల రామలు (కాం) కోరారు.

విప్లవాత్మకమైన మార్పు

ఈ బిల్లు ద్వారా విప్లవాత్మకమైన మార్పు వస్తుందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. వీరప్ప అన్నారు. మిగులు భూములను వెనుకబడిన వారికి, బలహీనవర్గాల వారికి మాత్రమే ఇవ్వాలని అన్నారు. అయితే వారి నుంచి భూమి ధర రాబట్టుకోవడం ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా వుంటుందని అయన చెప్పారు. పైగా భూమి ధర చెల్లించగల స్థోమత వున్నట్టయితే వెనుకబడినవారు కూడా ఏదో భూస్వాములై వుండేవారని అయన అన్నారు.

1971 జనవరి 24 నుంచి జరిగిన అమ్మకాలు చెల్లకూడదని అయన అన్నారు. భూమిపై అధిపత్యం వున్నందువల్ల నే భూస్వాములు ఇంతవరకు రాజకీయాధికారం కైవసం చేసుకోవడం జరిగిందని అయన అన్నారు.

అందువల్లనే ముందుగా ఈ సమస్యను పరిష్కరించిన తరువాత మిగతా సమస్యలు పరిష్కరించాలని శ్రీ వీరప్ప సూచించారు.

శ్రీ టి. పురుషోత్తమరావు

శ్రీ టి. పురుషోత్తమరావు (ఎమ్. టి. పి. ఎస్.) మాట్లాడుతూ ఇలా అన్నారు: "ఇంత సామాజికోపేతమైన ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి ఈ ప్రభుత్వానికి అధికారంలేదు. నైతికంగా హక్కులేదు. కేవలం దుందుడుకుగా ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును అమలుజరపగలిగిన యంత్రాంగంలేదు.

"భూముల పరిక్రమణ హేతుబద్ధంగాలేదు"

"భూముల పరిక్రమణ హేతుబద్ధంగాలేదు మిగులు భూమిని సరాసరిలో ప్రకటించకపోతే జైలు శిక్ష విధించాలనడం చాలా పొరపాటు.

"కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం కూడా ఇటువంటి నిబంధన పెట్టలేదు. ఈ ప్రభుత్వం అహంకార ధోరణి, నియంతృత్వ ధోరణి సహించరానిది."

గోటితోపోయే సమస్యను గొడ్డలితో పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ ఎస్. శంకరరావు (సి. డి) అన్నారు. ఈ సంస్కరణల పేరుతో ఇన్ని దాపులు చేసికి, ఒక కలంపోటుతో భూమిని జాతీయం చేస్తే పోలేదా అని అయన ప్రశ్నించారు.

దున్నేవానికే భూమి అన్న నినాదం లేవదీసినప్పటికి, భూమి సాగుచేస్తున్న కౌలుదారుల రక్షణ కల్పించకపోవడం శోచనీయమని శ్రీ శంకరరావు అన్నారు. అట్టి వారికి కూడా కొంతభూమి ఇవ్వాలని సూచించారు.

చేపడు భక్తుల విశ్వాసం వల్ల ప్రతుపు కాదు కాని భూములమీద కాదని, అందువల్ల దేవాదాయ భూములను మినహాయించవలసిన అవసరంలేదని అయన పేర్కొన్నారు. అయితే ఎన్ని లోపాలు వున్నా, వున్నంతలో చేలు చేస్తున్నందుకు ముఖ్య మంత్రిని శ్రీ శంకరరావు అభినందించారు.

"నిజమైన రైతులను బాగుపరచే సంస్కరణ"

ఇది నిజమైన రైతులను బాగుపరిచే సంస్కరణ అని శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (కాం) అభిప్రాయపడ్డారు.

భూ సంస్కరణల ద్వారానే ఉపాధి కల్పన అవకాశాలు హెచ్చు కాగలవని అయన చెప్పారు.

భూమిపైన ఉత్పత్తి కూడా పెరుగుతుందని, ఈ బిల్లు మధ్యతరగతి రైతులకు అన్యాయాన్ని కలుగజేస్తున్నదన్న వాదాన్ని అయన ఖండించారు. మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నప్పుడు వారికి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరంలేదని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఈ బిల్లువల్ల సూటికి అయిదుగురికి మాత్రమే నష్టం వాటిల్లుతుందని శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి (కాం) అన్నారు.

భూముల పర్గీకరణలో అనేక తరగతులు వుండడం అధికారుల అవినీతికి దారితీస్తుందని అమె చెప్పారు. వివాహంకాని చేజర్ కుమార్తెలకు కూడా అసిలో హక్కు వుండాలని శ్రీమతి పుల్లారెడ్డి కోరారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (కాం) ఉద్రేకంగా మాట్లాడుతూ ఈ బిల్లువల్ల నష్టపోయేది పెద్ద భూస్వాములు. రాంట్రాక్టర్లు వంటివారేగాని మధ్య పరగతి రైతాంగం కాదని అన్నారు. ఇటువంటి హారంతా భూముల పట్టాలు దక్కాలి, సక్కులపేర పెట్టిన దుర్మార్గులని, వారికి నష్టపరిహారం కూడా చెల్లించవలసిన అవసరం లేదని అయన చెప్పినప్పుడు కమ్యూనిస్టు సభ్యులు బల్లలుగుద్ది తమ హర్షం ప్రకటించారు.

కాకాని అభ్యంతరం

వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం సభ్యుడు దుర్మార్గులు అన్న పదానికి అభ్యంతరం తెలిపారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రజబ్ అలీ ప్రసంగిస్తూ పారిశ్రామిక వేతనాలు పదిరి, రైతుల భూములపై ఈ పరిమితి విధిస్తున్నారనే వారందరూ పారిశ్రామిక వేతనాలపై కూడా పరిమితి విధించాలన్న ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

గరిష్ఠ పరిమితి రోజు రోజుకు పెరుగుతున్నదని, అందువల్ల అనుభవిస్తున్న దానికంటె తక్కువ భూమి మాత్రమే మిగులుతుందని అయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో పారే కాలువలు దాపుల్లోకింద వున్న వర్గీకరణ సక్రమంగా లేదని శ్రీ రజబ్ అలీ అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ దాగారెడ్డి బిల్లును పూర్తిగా సమర్థించారు.

భూములను స్వాధీనం చేసుకొనడంలో పరిధిని చిక్కులను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా జుడిషియల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయాలని రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయి సూచించారు.

భూముల పంచాయితీ కమిటీలో షెడ్యూల్డు కులాల తరగతులవారికి ప్రాతినిధ్యం ఇవ్వాలని అమె కోరారు.

దేశంలోవున్న భూములన్నింటినీ జాతీయంచేసి, సహకార పద్ధతిలో సాగుచేస్తే అసలు సమస్యలు అనేవి వుండవని అమె అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ నరసప్ప ప్రసంగిస్తూ సంస్కరణల అమలులో ప్రభుత్వం యంత్రాంగాన్ని ఎంతవరకు వినియోగించుకుంటుందో అన్న విషయాన్ని పరిశీలన జరపాలని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె. నరసింగరావు ప్రసంగిస్తూ, ఈ బిల్లు నిస్సారం చేయడంలో కేంద్రం ఇచ్చిన సలహాలను ఎంతవరకు పాటించాం అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇది ఒక చరిత్రాత్మకమైన బిల్లుగా అయన అభివర్ణించారు.

శ్రీ సి. వి. కె. రావు ప్రసంగం

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి.వి.కె రావు ప్రసంగిస్తూ అసలు హక్కుపైన ఏ మాత్రం పరిమితి విధించినా గందరగోళం జరగడం పెట్టుబడిదారి విధానంలో పరిపాటేనని అన్నారు.

ముఖ్యమంత్రి దూరదృష్టిలేనిదనీ, లక్షం ఎకరాల మిగులు భూమి, రాష్ట్రంలో వున్న 62 లక్షల మంది షెడ్యూల్డు కులాల, తెగలవారికి పంపకం ఎలా చేస్తారని అయన ప్రశ్నించారు.

సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ జి. మూపతి ప్రసంగిస్తూ హరిజనులకు భూములలోపాటు గ్రాంటులుకూడా ఇవ్వాలని కోరారు.

ఎస్.డి.ఎఫ్. సభ్యుడు శ్రీ జె. దామోదర రావు ప్రసంగిస్తూ, భూముల అభివృద్ధికి ఆర్థిక వనరులు చేకూర్చిన దిమ్మట సంస్కరణను తీసుకొనివుండవలసివున్నదని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. సీతారామయ్య ప్రసంగిస్తూ హైకోర్టులో వ్యవసాయేతర తీర్పులాగుంచా చుంచేవిధంగా ఈబిల్లును తిరుగరాయాలని అన్నారు.

మిగులు భూములను ఏకీకరణ చేసి వ్యవసాయ సహకార సంఘాలద్వారా వ్యవసాయం చేస్తే బాగా వుంటుందని అయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నరసప్ప ప్రసంగిస్తూ సంస్కరణల అమలులో ప్రభుత్వం యంత్రాంగాన్ని ఎంతవరకు వినియోగించుకుంటుందో అన్న విషయాన్ని పరిశీలన జరపాలని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె. నరసింగరావు ప్రసంగిస్తూ, ఈ బిల్లు నిస్సారం చేయడంలో కేంద్రం ఇచ్చిన సలహాలను ఎంతవరకు పాటించాం అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇది ఒక చరిత్రాత్మకమైన బిల్లుగా అయన అభివర్ణించారు.

శ్రీ సన్యాసిరావు ప్రసంగం

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సన్యాసిరావు ప్రసంగిస్తూ, ఈ బిల్లు నిస్సారమే. ఈ నెలలో మారిపోయింది. ఇక అమలులోకి వచ్చువరకు అసలు బిల్లు హరించుకు పోతుందనే భయాన్ని వ్యక్తం చేశారు.

కౌబ్బరి, నిమ్మ మొదలైన పంటలను కూడా మెట్టభూములుగా ప్రకటించిన తరువాత ఇక భూమి ఎలా మిగులుతుందని అయన ప్రశ్నించారు.

ఎవరి దగ్గరనుంచి భూమి తీసుకోవాలో వారినుంచి తీసుకొనే విధంగా ఈ బిల్లు లేదని అయన అన్నారు.

శ్రీ సన్యాసిరావు ప్రసంగం తరువాత సమావేశం ఈ సాయంత్రం నాలుగు గంటలకు వాయిదాపడినట్టు సభాధ్యక్ష స్థానంలో వున్న శ్రీ బద్దం ఎల్లారెడ్డి ప్రకటించారు.

శనివారం చర్చ వివరాలు

గత సాయంత్రం జరిగిన చర్చలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. పాంపెల్లి ప్రసంగిస్తూ సమాజంలోని ఆర్థికఅసమానతలను తొలగించడానికి భూ సంస్కరణలు ప్రథమ సోపానమని అన్నారు.

బిల్లును చట్టం చేసేందుకు చేసే కుటిల ప్రయత్నాలను ఎదుర్కొనేందుకు కూడా ఈ బిల్లులో అవకాశాలు కల్పించడం హర్షదాయకమని అయన అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ పంగాల్ ప్రసంగిస్తూ ఈ బిల్లువల్ల తెలివిగల భూస్వాములు ఎవరూ సంస్కరణల పరిధిలోకి రారని విమర్శించారు.

అవిభక్త కుటుంబంలోని సభ్యులలో చేజర్, మైనర్ అని పేర్కొనుటంతా అయిదుగురు కంటే హెచ్చుగావుంటే కుటుంబ పరిమితి ఒకటిన్నరరెట్లు, అయిదుగురు కంటే తక్కువగా వుంటే కుటుంబ పరిమితి అదనంలోనే తగ్గించాలని సూచించారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ పి. జగన్నాథరెడ్డి ప్రసంగిస్తూ సాంఘిక, ఆర్థిక సమస్యలపై ఇది ఒక కొత్త పలుకని అయన అన్నారు.

ఎస్. డి. ఎఫ్. సభ్యుడు శ్రీ బసప్ప ప్రసంగిస్తూ భూములు పోగొట్టుకునే వారికి ఇచ్చేనష్టపరిహారం మార్కెట్ ధరలో సమానంగా ఇవ్వాలని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీరామశర్మ ప్రసంగిస్తూ గరిష్ఠ పరిమితి పెరుగుతున్నందువల్ల, ఈ మంత్రివర్గంపై భూస్వాముల పట్టు ఇంకా వున్నదనే అభిప్రాయం రుజువుతున్నదని అన్నారు.

కాంగ్రెసుపార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళిక అమలు ఈ బిల్లువల్ల జరుగుతుందన్న నమ్మకం తనకు లేదు అయన అన్నారు.

చిన్నప్రాజెక్టుల కింద తిరిగి భూముల స్థిరీకరణ

ఇంతలో సాధ్యంకాదని కౌన్సిల్ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 3— రాష్ట్రంలో పెద్ద, చిన్న ప్రాజెక్టుల కింద వున్న సాగు భూములనుంచి తిరిగి స్థిరీకరణచేయడం ప్రస్తుతం సాధ్యం కాదని నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మొన్న సాయంత్రం శాసనసభలో తెలియజేశారు.

అయితే, స్థిరీకరణ చేయడంలో ఎన్నడయినా అవకతవకలు, పొరపాట్లు జరిగితే తిరిగి స్థిరీకరణ చేయవచ్చునని మంత్రి శ్రీ నరసారెడ్డి తెలియజేశారు.

శాసనసభ్యులలో గత సాయంత్రం అసంతృప్తి వ్యక్తపరచిన విషయాలపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చుతూ పై విధంగా అన్నారు.

చిన్నప్రాజెక్టుల కింద భూములు పెట్టి కింద చెర్విసినదో వాటిని మళ్లీ జీర్ణించి మార్చే అధికారాలు జిల్లా కలెక్టర్లకు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

ఒకవేళ రైతు భూములు మార్చి కిందకు చెర్విసినదో, వాటికి ప్రాజెక్టు నీరు సరఫరాకు, సరిగా అందకపోవడం వాటిని పెట్టుభూములుగా ప్రభుత్వం చెయ్యదేయవని మంత్రి అన్నారు.

మొత్తం సాగుభూములలో మూడింట ఒకవంతు మాగాణి, రెండు వంతులు మెట్ట వుండాలన్నది ప్రభుత్వ విధానమని కూడా అయన అన్నారు.

అంతకుముందు జరిగిన చర్చకు కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రారంభిస్తూ, కొన్ని ప్రాంతాలలో నీటి పన్నులో భూములను మెట్టగాను, మెరకలో వున్న భూములను మాగాణిగాను గుర్తించడం జరిగింది. వాటిని సరిచేయాలని అన్నారు.

తుంగభద్ర ఎగువకాల్వ కింద పల్లపుగేడి పొలాలలో చౌడు ఎక్కువగా వుంటుంది. వాటిని అరుతడి భూములుగా వర్గీకరించాలి. అవి మాగాణి కింద పనికి వస్తాయని అమలుకా నిపుణులు కూడా ఈ విషయాన్ని ధృవపరిచారు. కాబట్టి ఆ భూములను మాగాణిగా మార్చాలని సూచించారు.

ఉద్దేశ్య పూర్వకంగా చేసే అక్రమ సాగును అరికట్టాలి. నాగార్జునసాగర్ కింద కాలువలు, రాజోలుబండ కాలువకింద వున్న అయకట్టును పునర్వ్యవస్థీకరణ జరపాలని కోరారు.

జనసంఘం నాయకుడు శ్రీ జె. యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ, భూమి చదును లేక దోషభరితంవల్ల శివారు భూములకు నీరు సక్రమంగా అందడంలేదు. గత వర్షంగా జరపరాచేస్తున్న నీటిని కొన్ని భూములకు నిలిపివేశారు. అందువల్ల ఆహారోత్పత్తి దెబ్బతింటుందని అన్నారు.

భూములన్నింటిని, పునర్వ్యవస్థీకరణ జరపాలని కోరారు.

ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ పి. రామగోపాలనాయుడు ప్రసంగిస్తూ, మాగాణి, మెట్ట అరుతడి నిపుణులుచేసిన విభజనలో జరిగిన లోపాలను సవరించడానికి ప్రస్తుత వ్యవసాయరీతిని పరిగణనలోకి తీసుకుని పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు.

జనసం

ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాల నిర్మూలన

దేశ పునర్నిర్మాణ కృషిలో రాజకీయ ప్రలోభాలకు తావులేదన్న శ్రీ గిరి ఉద్బోధ

మద్రాసు, సెప్టెంబర్ 2—

మనిషికి మనిషికి మధ్య సాంఘికమైన, ఆర్థికమైన అంతరాలు లేకుండా చూడడం దేశ పునర్నిర్మాణ లక్ష్యమని, ఈ లక్ష్యసాధనకు జరిగే కృషిలో ఉదాసీనతకుగాని, రాజకీయ ప్రలోభాలకుగాని చోటులేదని రాష్ట్రపతి శ్రీ గిరి నేడిక్కడ అన్నారు.

భారతీయ విద్యాభవన్ మద్రాసుకేంద్రం భవనానికు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ గిరి పై విధంగా అన్నారు.

పాతికేండ్ల స్వాతంత్ర్యం, చరిత్రలో విషయంలో తప్పు, ఇంతకు మున్నెన్నడూ లేనంతగా దేశ ప్రజ పుండజాలదని అయన అన్నారు.

దారిద్ర్యం నిర్మూలనకై పాగే పోరాటంలో, నిర్దిష్టమైన కార్యక్రమాల అమలు లను సమీక్షం చేసినదని అన్నారు.

బీదరికం నిర్మూలనే ప్రస్తుత సమస్య

కాంగ్రెసు అధ్యక్షుని గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెసుపార్టిని కొత్త పంథాలు త్రిప్పడంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మ సఫలీకృతులు కాగలరని ఆశిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి గాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ శర్మ గౌరవార్థం మధ్యప్రదేశ్ శాసనసభ పార్లమెంటు సభ్యులు ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి, బీదరికాన్ని తొలగించడమనేది దేశాన్ని, పార్టీని వేధిస్తున్న ప్రధాన సమస్య అని చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడుగా డాక్టర్ శర్మను ఎన్నుకొనడం అనేది, మధ్యప్రదేశ్ మాత్రమే కాకుండా మొత్తం దేశంలోని కాంగ్రెసు వాదులను గౌరవించడమేనని చెప్పారు.

కార్యక్రమానికి హౌసింగ్ శాఖ మంత్రి శ్రీఉమాశంకర్‌దీక్షిత్ అధ్యక్షతవహించారు.

రాష్ట్రంలో 26 లక్షల హెక్టార్లలో పంట నష్టం

12 రాష్ట్రాలలో దుర్భిక్షపరిస్థితి అదుపులో ఉన్నదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2—

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 26 లక్షల హెక్టార్లలో అనావృష్టివల్ల పరి, జొన్న పంటలు దెబ్బతిన్నవని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

నాలుగు లక్షల హెక్టార్లలో రాష్ట్రంలో జొన్న పంట ఉత్పత్తికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్టు అయన తెలిపారు.

రాష్ట్రంలో గోధుమ పండించే ప్రాంతాన్ని 26 వేల నుంచి 67 వేల హెక్టార్లకు పెంచనున్నట్టు చెప్పారు. జొన్న, దాన్యం ఉత్పత్తి అదనంగా ఏడు లక్షల 50 వేల టన్నులు పుండగలదని అంచనా చేసినట్టు శ్రీ షిండే చెప్పారు.

ఇటీవల పెక్కుచోట్ల విస్తారంగా వర్షాలు పడినందున 12 రాష్ట్రాలలో దుర్భిక్షంవల్ల ఏర్పడిన "తీవ్ర పరిస్థితి" ఇప్పుడు అదుపులో పున్నట్టు శ్రీ షిండే పేర్కొన్నారు.

అయితే ఆ మధ్య వర్షాలు పడాలంలో పడనందున పంటల నష్టం విపరీతం పెంటనే అభించలేదని అన్నారు.

పాక్ విదేశాంగశాఖ ఉన్నతాధికారి లండన్ పయనం

కరాచి, సెప్టెంబర్ 2— పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ అజీజ్ అహ్మద్ నేటి ఉదయం ఇక్కడ నుంచి లండన్ బయలుదేరి వెళ్లారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోని వార్తాపత్రిక "మార్నింగ్ న్యూస్"వాషింగ్టన్, మాస్కోలలో సహా పెక్కు ప్రధాన ప్రపంచ రాజధానులను సందర్శించ వచ్చునని పేర్కొన్నది.

జెనీవాలో బంగ్లా ప్రధాని శ్రీ ముజిబుర్ రహమాన్ అంతరంగికులతో శ్రీ అహ్మద్ సమావేశం జరపడానికి అవకాశం వుంటవచ్చునని అ పత్రిక వెల్లడించింది.

ప్రమాదంలో పడిన పత్రికా స్వాతంత్ర్యం

లోకసభకు కలకత్తా వారపత్రిక విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఉన్నతాధికారులను గురించిన సర్వసత్యాలను ప్రచురిస్తున్నందుకు తమను, తమ సిబ్బందిని అభరికి వీధులవెంట తిరిగి పత్రికలు అమ్మే వారిని బెదిరిస్తున్నారని, భయపెడుతున్నారని, కలకత్తా వారపత్రిక ఒకదానికి చెందిన సంపాదకుడు, ముద్రణకర్త, ప్రచురణకర్తలు నేడు లోకసభకు పెట్టుకున్న ఒక పిటిషన్‌లో అరోపించారు.

ఇటువంటి బెదరింపులనుంచి రక్షణ కోరుతూ పిటిషన్‌దారులు. ఈ చర్యల వల్ల దేశంలో పత్రికా స్వాతంత్ర్యానికే పెద్ద ప్రమాదం కలుగుతున్నదని పేర్కొన్నారు.

ఈ పత్రిక తాలూకు పెక్కు ప్రతులను పోర్టు స్టేషన్ వద్ద, తదితర ప్రదేశాలలో తగులపెట్టారని వాటు తెలియజేశారు.

"బంగ్లాదేశ్" పేరుతో గత పంచత్సరం చే నెలలో ఈ వార పత్రికను ప్రారంభించాడు.

మార్క్సిస్టుసభ్యుడు శ్రీజ్యోతిర్మయి బసు ద్వారా ఈ పిటిషన్‌ను లోకసభకు సమర్పించడం జరిగింది.

బంగ్లాలో నక్సలైట్ల ఉద్యమతి: పోలీసు కాల్పులలో 10 మంది మృతి

—జెస్సోర్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి

ఢాకా, సెప్టెంబర్ 2—

బంగ్లాదేశ్‌లోని జెస్సోర్ జిల్లాలోని బారోబజార్‌వద్ద ఆగస్టు 31 వ తేదీన పోలీసులకు, కొంతమంది సాయుధ నక్సలైట్లకు మధ్య జరిగిన ఘర్షణలోను, తరువాత సమూహంపై పోలీసులు జరిపిన కాల్పులవల్ల అరుగురు నక్సలైట్లతో సహా పదిమంది చనిపోయినట్టు నేడిక్కడకు అలస్యంగా అందిన అధికార వార్తలను బట్టి తెలుస్తున్నది.

అ సంఘర్షణలో అరుగురు పోలీసులు కూడా గాయపడ్డారు.

బంగ్లాదేశ్‌లో నక్సలైట్లు పెద్దవిధన ఘర్షణకు తలపడడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. జెస్సోర్ పట్టణానికి సుమారు 24 కిలోమీటర్ల దూరంలోనున్న బారోబజార్ గ్రామసమీపంలో సాయుధ నక్సలైట్ల గ్రూపును పట్టుకోవడానికి పోలీసులు వెళ్ళినప్పుడు ఈ సంఘర్షణ జరిగింది.

పోలీసులతో జరిగిన సంఘర్షణలో అరుగురు నక్సలైట్లు చనిపోయినట్టు, అ తరువాత బారోబజార్ వద్ద పోలీసు కాల్పులలో మరి నలుగురు వ్యక్తులు చనిపోయినట్టు జిల్లా అధికారులు తెలియజేశారు. బారోబజార్ వద్ద కాల్పులకు కారణం వెంటనే తెలియరాలేదు.

తమ సహచరులు చనిపోవడంతో ఉద్రిక్తులైన పోలీసులు బారోబజార్‌లో ఒక క్షణారోహితంగా కాల్పులు జరపడంవల్ల నలుగురు వ్యక్తులు చనిపోయినట్టు అనధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సంఘర్షణలో పోలీసులు గాయపడ్డారు గాని, ఎవరూ చనిపోలేదని జిల్లా అధికారులు తెలియజేశారు.

నక్సలైట్లతో సంఘర్షణ తరువాత బారోబజార్‌వద్ద కాల్పులకు కారణమేమిటో తమకు తెలియదని వారు చెప్పారు.

ఆ సంఘటనలపై మేజిస్ట్రేరియల్ విచారణ జరపవలసిందని డిప్యూటీ కమిషనర్ ఉత్తరువులు జారీచేశారని, అయితే, ప్రజలు న్యాయవిచారణ జరపాలని కోరుతున్నారని జిల్లా అధికారులు తెలియజేశారు.

పోలీసు కాల్పులకు నిరసనగా ప్రజలు హర్తాళ్ జరపడంవల్ల మూడవ రోజు నేడు కూడా బారోబజార్, చుట్టుపట్ల ప్రాంతాలలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్నది.

చుట్టుపట్ల ప్రాంతాల ప్రజలు హర్తాళ్‌లో భాగంగా వాహనాలను అడ్డిస్తూ ఉండడంవల్ల జెస్సోర్-ఖాళా మార్గంలో రోడ్డు రవాణా నిన్నటదియం నుంచి రద్దు చేశారు.

యు. ఎస్. ఐ. పిలేకరి జెస్సోర్‌నుంచి ఢాకాకు తన కారులో వెడుతుండగా బారోబజార్‌వద్ద తెల్లవారుఝామున నిలివేశారు. రోడు కడ్డంగా పెద్ద పెద్ద చెట్లను నరికి వేశారు. బండలను రోడ్డు కడ్డంగా వుంచారు. హర్తాళ్‌లో భాగంగా విద్యాసంస్థలన్నింటి మూసివేయవలసిందిగా కోరడానికి కాలిగాన్ పట్టణానికి విద్యార్థి నాయకుని తీసుకువెళ్ళడానికి అంగీకరించిన తరువాత కారు వెళ్ళడానికి అనుమతించారు.

పోలీసులు పై అధికారుల ఉత్తరువులు లేకుండానే బారోబజార్‌లో విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్టు ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. చనిపోయిన వారు దుకాణాల యజమానులని గ్రామస్థులు తెలియజేశారు.

రోడ్డుప్రక్కన వున్న నెత్తురు మరకలను ప్రజలు చూపించారు. ఎలాంటి కారణం లేకుండా కాల్పులు జరపడం పట్ల తమ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. తంకను పిడ్డలను ఎత్తుకొని విచారంతో వున్న ఇద్దరు స్త్రీలు కనిపించారు. అర్తరాత్రంతా వారు రోడ్డు మీదనే నిలబడి వున్నారని ప్రజలు చెప్పారు.

రైలు హర్తాళ్‌పైకూడా ప్రజలు అస్త్రంకలు కల్పిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ఇది ఇలావుండగా అయాయక ప్రజలపై పోలీసుల కాల్పులను ఓపిక రాజకీయ పార్టీలు ఖండించి, ఆ సంఘటనపై న్యాయ విచారణ జరపాలని కోరాయి.

చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణం సహాయం చేయవలసిందని జిల్లా అధికారులు ఉత్తరువుల జారీ చేశారు.

కావలి పట్టణానికి మంచినీటి సప్లయి

ఎక్కువచేసినటు దక్షిణ మధ్య రైల్వే అధికారి వెల్లడి

విజయవాడ, సెప్టెంబరు 2— కావలిలో తీవ్ర మంచినీటి కొరత ఏర్పడిన దృష్ట్యా, అ పట్టణానికి రైలు టాంకు ద్వారా సప్లయి చేస్తున్నారు. గత ఆగస్టు 30 వ తేదీ వరకు రోజు ఏడిని రోజు రెండు టాంకుల ద్వారా నీరు సప్లయి చేస్తుండేవారు.

31 వ తేదీ నుంచి నాలుగు టాంకుల ద్వారా సప్లయి చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే డివిజన్ రకర్షియల్ మానేజరు పేంటెంట్ తెలియజేశారు.

కడప, అనంతపురం జిల్లాలను కలుపుతూ పాపగ్ని నదిపై వంతెన

ఉప ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 2— కడప, అనంతపురం జిల్లాలను కలిపేందుకు కడప అనంతపురంపద్ద పాపగ్ని నదిపై వంతెన నిర్మాణం 72—73 సంవత్సరంలో చేపట్టేందుకు ప్రాధాన్య మివ్వడానికి, ప్రయత్నించేందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభ్యులతో హామీ ఇచ్చారు.

26 లక్షం రూపాయల వ్యయం అయ్యే ఈ వంతెన నిర్మాణం, ధనాభావంవల్ల అయిదవ ప్రణాళికలో చేర్చడం జరిగిందని శ్రీ బి. భుజంగరావు వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గత సంవత్సరం మి లేం రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. నాల్గవ ప్రణాళికలో డబ్బులేనందువల్ల దీనిని అయిదవ ప్రణాళికలో చేర్చడం జరిగిందని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

హైదరాబాద్‌లో విరివాంగా అపరిష్కృతంగా వున్న అప్పీళ్ళను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి శ్రీ డి. సూర్య ప్రకాశరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు గల అయిదు సంవత్సరాలలో 134, మూడు సంవత్సరాలలో 287 అప్పీళ్ళు పెండింగులో వున్నాయని పెపారు.

ఉప్పల్ కోర్టులో పెండింగులో వున్న అప్పీళ్ళను పరిష్కరించడానికి హైకోర్టు తగిన సూచనలు చేసినట్టు మంత్రి తెలియజేశారు.

జూలై ఒకటవ తేదీవరకు హైకోర్టులో 3,634 అప్పీళ్ళు పెండింగులో వున్నాయని కూడా మంత్రి చెప్పారు.

తోటమాలీలకు యూనిఫారం

నిధుల కొరతవలన ఆలస్యంగా సాధ్యపడలేదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 3—ప్రభుత్వం తోటలో పనిచేసే తోటమాలీలు, మలాంగీలకు "నిధుల కొరత" వలన రాష్ట్ర ప్రభుత్వం కనిచిన అరు సంవత్సరాలుగా అంగీకరించలేకపోయింది.

అసెంబ్లీలో శ్రీమతి తిక్కవరిదాబాయి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉపముఖ్య మంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఈ విషయం తెలిపారు.

యూనిఫారాలు కావాలని తోటమాలీలు 1965 లో కోరారు. అప్పటినుంచి ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ సంవత్సరం కూడా ఈ సమస్యను ప్రభుత్వం తరిగి పరిశీలించింది. అలాగే, ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ విషయంలో నిర్ణయం గైకొనడాన్ని జాప్యం చేసింది.

యూనిఫారంల సప్లయిలను ప్రభుత్వానికి సాలీన 40,000 రూపాయలు వ్యయం కాగలదు.

5¾% రాష్ట్ర ప్రభుత్వ ఋణాలు, 1984

రాష్ట్రం	ఋణాల మొత్తం (కోట్ల రూపాయలలో)	ఇష్యూధర (నూటికి) రు.
1. ఆంధ్రప్రదేశ్	20.50	100.00
2. అస్సాం	4.50	100.00
3. బీహార్	12.00	100.00
4. గుజరాత్	12.50	100.00
5. హర్యానా	7.50	100.00
6. హిమాచల్‌ప్రదేశ్	1.00	100.00
7. జమ్మూ మరియు కాశ్మీర్	2.00	100.00
8. కేరళ	7.00	100.00
9. మధ్యప్రదేశ్	9.00	100.00
10. మహారాష్ట్ర	19.75	100.00
11. మణిపూర్	1.00	100.00
12. మేఘాలయ	1.00	100.00
13. మైసూరు	14.25	100.00
14. నాగాలాండ్	1.00	100.00
15. ఒరిస్సా	8.50	100.00
16. పంజాబ్	6.25	100.00
17. రాజస్థాన్	16.75	100.00
18. తమిళనాడు	20.00	100.00
19. ఉత్తరప్రదేశ్	19.75	100.00
20. పశ్చిమ బెంగాల్	13.00	100.00

అన్ని ఋణాలకు చందాలు 4—9—1972 సోమవారం ప్రారంభమై 9—9—72 తేదీ శనివారం నాటికి పూర్తి అవుతుంది. లేక కావలసిన మొత్తానికి ఋణాలు దాదాపు చేరుతున్నట్లయితే ముందు నోటీసు లేకుండానే అంతకుముందుగానే పూర్తిచేస్తారు. తెలియచేసిన మొత్తానికి పది శాతంవరకు ఎక్కువ ఋణాలను తమవద్ద ఉంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు హక్కుకలిగి వున్నాయి.

ఈ ఋణాలను 12 వీళ్ళ తర్వాత అనగా 1984 సెప్టెంబరు 4 వ తేదీ నాటికి అదే రర (At Par) తిరిగి చెల్లిస్తారు. వడ్డీ అరు నెలలకొకసారి మార్చి 4 వ తేదీన, సెప్టెంబరు 4 వ తేదీన చెల్లిస్తారు. అన్ని ఋణాలపై వచ్చే వడ్డీపై 1961 ఆదాయం పన్ను చట్టంక్రింద పన్ను విధించబడుతుంది.

ప్రభుత్వ సెక్యూరిటీలపై వచ్చే వడ్డీతోపాటు ఆమోదింపబడిన యితర పెట్టుబడులపై వచ్చే వడ్డీలు, లేక డివిడెండ్లు రూపములో వున్న రాబడి — సంవత్సరానికి మూడువేల రూపాయలు మించనిపక్షంలో 1961 ఆదాయం పన్ను చట్టంలోని 80L సెక్షను యొక్క ప్రొవిజన్స్‌కు లోబడి ఆదాయం పన్నునుంచి మినహాయింపు వుంటుంది.

ప్రభుత్వ సెక్యూరిటీలలో ఇదివరకు పెట్టిన పెట్టుబడుల విలువతోపాటు ఇప్పుడు విడుదల చేసిన ఋణపత్రాలపై పెట్టుబడుల విలువ, ఇంకా 1957 వ సంవత్సరం సంపదపన్ను చట్టంయొక్క అయిదవ సెక్షన్‌లో నిర్ధారించిన, ఇతర పెట్టుబడుల విలువ మొత్తం 1 లక్ష 50 వేల రూపాయలకు మించకుండా వున్నట్టయితే సంపద పన్ను మినహాయింపబడుతుంది.

ఋణాలు నగదు రూపములోగాని, చెక్కుల రూపంలోగాని యివ్వబడును.

ఈ దిగువ పేర్కొన్న ఋణాల దాఖలు సెక్యూరిటీలకు కూడా అదే ధరకు అవి (At Par) చెందిన రాష్ట్ర ప్రభుత్వాలకు కొత్త ఋణాలుగా కూడా స్వీకరింపబడతాయి.

కొత్త ఋణంగా మార్చుకొనదగు అప్పు	విడుదల కాదగు కొత్త ఋణం పేరు
1. 4¼% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
2. 4¼% బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% బీహార్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
3. 4¼% గుజరాత్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% గుజరాత్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
4. 4¼% కేరళ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% కేరళ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
5. 4¼% మధ్యప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% మధ్యప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
6. 4¼% మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
7. 4¼% ఒరిస్సా రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% ఒరిస్సా ప్రభుత్వ ఋణం, 1984
8. 4¼% మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% మైసూరు రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
9. 4¼% పంజాబ్ ఋణం, 1972	5¾% పంజాబ్ ఋణం, 1984
10. 4¼% రాజస్థాన్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% రాజస్థాన్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
11. 4¼% తమిళనాడు ఋణం, 1972	5¾% తమిళనాడు ఋణం, 1984
12. 4¼% ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1972	5¾% ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1984
13. 4¼% పశ్చిమ బెంగాల్ ఋణం, 1972	5¾% పశ్చిమ బెంగాల్ ఋణం, 1984

క్రొత్త ఋణాలుగా మార్చుకొనడానికి అంగీకరించబడి తీర్మానానికి వచ్చిన సెక్యూరిటీలపై వడ్డీని 1972 సెప్టెంబరు మూడవ తేదీతోసహా అప్పటి వరకు ఏడాదికి 4¼ శాతం చేటున చెల్లింపబడుతుంది.

అన్ని ఋణాలకోసం దరఖాస్తులను అహమ్మదాబాద్, బెంగుళూరు, బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా), కలకత్తా, హైదరాబాద్, కాన్పూర్, మద్రాస్, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నాలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, జైపూర్‌లో గల దిరనీర్, జైపూర్ స్టేట్ బ్యాంకు కార్యాలయాలలోను స్వీకరిస్తారు.

దరఖాస్తులను అ యా రాష్ట్రాలలో ఈ దిగువ పేర్కొన్న ప్రాంతాలలో కూడ స్వీకరిస్తారు.

(1) హైదరాబాద్‌లో మినహా, ప్రభుత్వ ట్రెజరీ పని నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సబ్సిడరీ బ్యాంకుల శాఖలు.

(2) ప్రభుత్వ ట్రెజరీ పని నిర్వహించడానికి సబ్సిడరీ బ్యాంకుల శాఖలు లేక, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలున్న అన్నిచోట్ల.

హిమాచల్ ప్రదేశ్, కేరళ, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అభివృద్ధి ఋణాల దరఖాస్తులను హిమాచల్ ప్రదేశ్, కేరళ, మేఘాలయ, నాగాలాండ్‌లలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలుగానీ, ప్రభుత్వ ట్రెజరీ పని నిర్వహించే దాని సబ్సిడరీ బ్యాంకులుగాని లేనిచోట ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలో స్వీకరిస్తారు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణాల దరఖాస్తులు పమోలిలోని జిల్లా ట్రెజరీలోకూడా స్వీకరిస్తారు.

పంజాబ్, హరియానా రాష్ట్ర ప్రభుత్వ ఋణాలకు దరఖాస్తులు, చండీఘర్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో కూడ స్వీకరిస్తారు.

జమ్మూ మరియు కాశ్మీర్ ప్రభుత్వ ఋణం దరఖాస్తులను జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రపు లోపలనే జమ్మూ మరియు కాశ్మీర్ బ్యాంకు యొక్క బ్రాంచీలలో తీసుకోబడును. మరియు జమ్మూ మరియు కాశ్మీర్ బ్యాంక్ యొక్క బ్రాంచీలు లేని ప్రవేశములలో, "రిసీవింగ్ ఆఫీసుల"గా మాత్రమే పనిచేయుచున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాయొక్క బ్రాంచీలలో తీసుకోబడును.

ప్రకటన మరియు దరఖాస్తుల కాపీలు పైన తెలియజేసిన "రిసీవింగ్ ఆఫీసు"లలో ఎక్కడైనా పొందవచ్చును.

అహమ్మదాబాద్, బెంగుళూరు, బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా), కలకత్తా, హైదరాబాద్, కాన్పూరు, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నాలలోని రిజర్వు బాంకి కార్యాలయాలలో దరఖాస్తు లేనే దరఖాస్తుదారులు, దరఖాస్తు చేసిన ఋణానికి మించి విరాలు పచ్చిన పక్షంలో, తమ క్యాష్ రిపంత్రను ఋణాలు స్వీకరించడానికి అవకాశం వున్న ఇతర రాష్ట్రప్రభుత్వాల ఋణాలకు బదిలీ చేసికొనవచ్చును. ఈ సౌకర్యం పొందడానికి, దరఖాస్తుదారులు "స్పెషల్ ఆఫర్ ఫారం" పూర్తిచేయవలసి వుంటుంది. ఈ కాపీలు పైన పేర్కొన్న ఏ రిజర్వు బ్యాంకు కార్యాలయాల నుంచి అయినా పొందవచ్చును. ఈ కాపీలను దరఖాస్తులతో పాటు జతచేసి పంపాలి.

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలలో త్వరలో ప్రధాని పర్యటన

ఆంధ్రప్రదేశ్‌కు సత్వర సహాయాన్ని అందజేయగలమని కూడా ఇందిర హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3—

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష ప్రాంతాలలో తాను సాధ్యమైనంత త్వరలో పర్యటించగలనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్‌కుచెందిన 38 మంది ఎం.పి.లు ప్రధానికి నిన్న మెమొరాండం సమర్పించారు. ఆ సందర్భంలో ప్రధాని హామ్లాడుతూ పరిస్థితి పట్ల సాతిభూతి వ్యక్తంచేశారని, రాష్ట్రంలోదుర్భిక్ష పరిస్థితినిఎదుర్కొనడానికి తగు తర్యలు గైకొనగలమని హామీ నిచ్చారని తెలుస్తున్నది.

రాష్ట్రంలో నానాటికి విషమిస్తున్న దుర్భిక్ష పరిస్థితుల గురించి ఆంధ్రప్రదేశ్ ఎం. పి. లు ప్రధాని దృష్టికి తీసుకొని వచ్చారు.

జులై రెండవ వారంనుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో వర్షాలు లేదనికూడా వారు తెలియజేశారు.

ఖరీఫ్ పంట నాట్లు చాలా తక్కువగా పడినవని, పడిన నాట్లు కూడా ఎండిపోతున్నవని అ మెమొరాండంలో తెలియజేశారు.

ఇరిగేషన్ క్రింద సాగుతగ్గడమే ఖరీఫ్ పంట తగ్గడలకు కారణమన్న భయాందోళనను వారు వ్యక్తపరిచారు.

వరుసగా రెండవ సంవత్సరం, కొన్ని ప్రాంతాలలో మూడవ సంవత్సరం కూడా వర్షాలు లేకపోవడంవల్ల వ్యవసాయం బాగా లేక పోవడంవల్ల నిరుద్యోగ సమస్య ప్రబలినదని, మంచినీటి కొరత ఏర్పడినదని వారు పేర్కొన్నారు.

జహీరంగ మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరిగినవని, దీనివల్ల సామాన్య మానవుడు పెక్కు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని ఎం. పి. లు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలకు ఋణాలివ్వడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయం అందజేయాలని, ఆహార ధాన్యాల సరఫరా సక్రమంగా త్వరితంగా జరిగేట్లు చూడాలని కూడా ఆంధ్ర ఎం. పి.లు కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో రకి పని ఎరుగని స్థాయిలో దుర్భిక్ష పరిస్థితి తాండవిస్తున్న ఫలితంగా ప్రజలకు ఏర్పడిన కష్టాలను, బాధలను తొలగించేందుకు కేంద్రం"ఉదార దృక్పథితో సహాయం' సత్వరం అందించవలసిందిగా రాష్ట్రానికి చెందిన 38 మంది పార్లమెంటు సభ్యులు నేడు ప్రధాని ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై మీరు ఒక మెమొరాండం ప్రధానికి సమర్పించారు.

మీరు రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు చెందిన అన్ని రాజకీయపక్షాల పార్లమెంటు సభ్యులు.

రాష్ట్రానికి వెంటనే రెండు లక్షల టన్నుల బియ్యం పంపాలని కోరారు.

మాంట్రియల్ క్లబ్‌పై మంటల బాంబుల విసరివేత

36 మంది మరణం

మాంట్రియల్, సెప్టెంబర్ 3— కడచిన రాత్రి మగ్గురు నైట్ క్లబ్‌పైకి మూడు మంటల బాంబులను విసరిన ఫలితంగా 36 మంది మరణించి వుంటారని పోలీసులు అన్నారు.

ప్రేలుడు సంభవించిన మూడు గంటల తరువాత కూడా పోలీసులు అక్కడ నుంచి మృతదేహాలను వెలికి తీసుకొస్తున్నారు.

కనీసం 60 మంది గాయపడ్డారు. వీరిలో అరుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రేలుడుకు ముందు ముగ్గురిని క్లబ్ నుంచి బయటికి గెంటివేసినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

పిడుగు పాటుకు నలుగురి మృతి

మధ్యప్రదేశ్‌లో దుర్ఘటన

ఝాన్సి, సెప్టెంబర్ 3— మధ్యప్రదేశ్ గ్రామంలో పిడుగుపాటుకు నలుగురు మరణించిన సంఘటన ఒకటి తెలియవచ్చింది.

ఈ సంఘటనలో మరి ముగ్గురికిగాయాలు తగిలినవి.

ఉగాండా నుంచి వెడుతున్న భారతీయులు

నగలు, నగదును అధికారులు స్వాధీనం చేసుకొంటున్నారట

నైరోబి, సెప్టెంబరు 2— ఉగాండానుంచి వెడుతున్న భారతీయ పౌరుల సామగ్రిని జటింబి విమానాశ్రయంలో సోదా చేస్తున్నారు.

బంగారు నగలలో కొన్నింటిని కస్టమ్స్ అధికారులు తీసుకొన్నట్టు ఒకటాలిక పేర్కొన్నది.

తన జేబురోవున్న ఉగాండాడబ్బును అధికారులు స్వాధీనపరచుకొన్నట్టు ఒక మోటరు మెకానిక్ అన్నాడు నయాపైసా లేకుండా తాను ఉగాండా నుంచి వెడుతున్నానని అన్నాడు.

కొన్ని వారాలు ముందుగానే తూర్పు ఆఫ్రికా నుంచి బొంబాయికి ఎయిరిండియా విమానాలలో టిక్కెట్లు కొనుగోలు చేశారు.

ఎన్నికలలో ప్రధాని విహరానం చార్జీలు

2 లక్షల 90 వేలు వసూలు అయినట్టు రక్షణ మంత్రివెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— 1972 ఫిబ్రవరి 13 వ తేదీ నుంచి మార్చి తొమ్మిది వరకు ప్రధాని ఇందిర వైమానిక దళం విమానాలను ఎన్నికల కోసం వాడుకోగా అందుకు అయిన ఖర్చులో తిరిగి రాబట్టుకొనతగు నాలు లక్షల 97 వేల రూపాయలలో రెండు లక్షల 89 వేల 568 రూపాయలు వసూలుచేసి రక్షణ నిధుల కింద జమ చేసినట్టు మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మొన్న లోకసభలో ప్రకటించారు.

ఒక ప్రశ్నకు అయన లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ మిగిలిన మొత్తాన్ని జమచేయడానికి ప్రయత

వర్గీకృత ప్రకటనలు

వైద్యము

పురుషులకు-నరముల బలహీనత, ధాతు పుష్టి, హస్తప్రయోగము, నపుంసకత్వము. నెల దినములకు మందు ఖరీదు రు. 65.00 స్త్రీలకు-యితుసంబంధ వ్యాధులు, ముట్టు తక్కువొస్తి, సంతానము లేకపోవుట నెల దినములకు మందు ఖరీదు రు. 35.00 డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు, తిమ్మసముద్రం (పోస్టు) ప్రకాశం జిల్లా, ఎ.పి.

వేలం నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీ

మచిలీపట్నం మునిసిపాలిటీ ఆరోగ్య శాఖకు చెందిన ఎ. పి. కె. 4678 నెంబరు గల రజిస్టర్ ట్రాక్టరు ది. 19-9-72 వ తేదీ సాయంత్రం 4 గంటలకు మచిలీపట్నం. ఇంగ్లీషు పాలెంలో గల దేవి సెంటరు నందు మునిసిపల్ కమిషనరుగారిచే గాని వారిచే అధికారము పొందిన వారిచేగాని బహిరంగంముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు రు. 400/- లు ధరావతుగా చెల్లింపవలయును. సదరు ట్రాక్టరుయొక్క వివరములు మరియు వేలం షరతులు, మునిసిపల్ ఆఫీసునందు, ఆఫీసు పని చేయు వేళలో తెలుసుకొనవచ్చును.

కమీషనరు

30-8-72 మచిలీపట్నం మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు.
1972-73 టెండరు నోటీసు

1. రు. 3,000-00 విలువకు స్టేషనరీ. కట్ట వలసిన ధరావతు రు. 75/-
2. రు. 2,000-00 విలువకు అచ్చు పనులు మరియు బైండింగు పనులు. కట్టవలసిన ధరావతు రు. 50/-

పై నుదహరించిన పనులకుగాను సీల్డు టెండర్లు దానికగు ధరావతు చలానాతో సహా గుంటూరు జిల్లాలోని ఏ స్టేటు బ్యాంకు అప్ ఇండియాకుగాని, నేషనలైజుకాగాని ఈ క్రింద చూపబడిన హెడ్డు చలానా ద్వారా ధరావత్తు చెల్లించవలెను.

(P. II Deposit not bearing interest L F IV other miscellaneous, Zilla Grandhalaya Samstha Fund) చలాన వానియొక్క ప్రతిరకపు టెండర్ల దరఖాస్తులలో జతపరచి 15-9-72 వ తేదీ ఉదయం గం॥ 11.00 లోపు సెక్రటరీ. జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు-వారు చేరునట్లు పంపుకొనవలెను.

సీల్డు టెండర్లు అదే తేదీ ఉదయం 11.30 గంటలకు హాజరుగానున్న టెండరు దార్ల సమక్షంలో సెక్రటరీ చేతగాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచేగాని తెరవబడును.

దరఖాస్తు ఫారములు, నిబంధనలు ఉచితముగా ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

సెక్రటరీ.
జిల్లా గ్రంథాలయ సంస్థ.
గుంటూరు.

సహకార శిక్షణ

విజయవాడ సహకార శిక్షణ కేంద్రము,
విజయవాడ-3.

ఈశిక్షణ కేంద్రములో 1972-73 సంవత్సరమునకు ప్రభుత్వము వారు నిర్ణయించు తేదీ నుండి ప్రారంభమగు, సహకార శిక్షణ తరగతులకు దరఖాస్తులు యింపుమూలముగా కోరబడుచున్నవి. ప్రస్తుతము శిక్షణ పొందకుండా, సహకార సంఘములలో పని చేయుచు ది 1-10-72 నాటికి అరువేలకు తక్కువగాని సర్వీసునుకల్గియున్న ఉద్యోగులు మాత్రమే యీ తరగతులలో చేరుటకు అర్హులు. శిక్షణ కాలము 7½ మాసములు.

అర్హతలు:- 1) యస్. యస్. సి. లేదా సెర్టిఫికెట్ తత్సమానగాని పరీక్షలో ఉత్తీర్ణులైన వారు లేక సహకార సంఘములలో కనీసము 3 సం॥లు వరకుగా సర్వీసు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ స్టేటు కోఆపరేటివ్ యూనియన్ వారిచే కలిగిన విద్యార్థుల నుండి మినహాయింపబడిన వారు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

2) 1-10-72 నాటికి 16 సంవత్సరములు నిండియుండవలెను. కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలో గల సెంట్రల్ బ్యాంకులో ఏరియాలోని వారు మాత్రము యీ శిక్షణ కేంద్రములో చేరుటకు అర్హులు.

అన్ని దరఖాస్తు ఫారములు యీ క్రింది వారినుండి, మనియార్డరు ద్వారా రు 4-50లు చెల్లించిగాని లేక ప్రతిదినము ఉదయం 11 గంటలనుండి సాయంత్రము 3 గంటల వరకు స్వయముగా ఆఫీసులో రు 4-00 చెల్లించిగాని ది 15-9-72 లోపల పొంద వచ్చును. పోస్టల్ అర్డర్లుకాని, చెక్కులు గాని అంగీకరింపబడవు.

ముఖ్యగమనికలు: 1. శిక్షణ కాలములో విద్యార్థులకు స్టయిపెండు చెల్లించబడదు.

2. దరఖాస్తుల స్వీకరణ శిక్షణ తరగతుల ప్రారంభమునకు ఎట్టి హామీ నివ్వదు.

3. అభ్యర్థులు దరఖాస్తులను నిర్ణీత ఫారములో, తాము పనిచేయుచున్న సహకార సంఘముల ద్వారా పంపుకొనవలెను. ఆ సంఘములు సదరు దరఖాస్తులను, పాలక వర్గ తీర్మానములతో జతపరచి తమపై ఆజమాయిషీ కలిగియున్న ప్రభుత్వాదికారుల ద్వారా (అనగా భూమి తనగా బ్యాంకులు, భూమి తనఖా బ్యాంకుల డిప్యూటీ రిజిస్ట్రారు ద్వారాను, చేనేత సంఘములు, అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ హ్యాండ్ లూమ్సు ద్వారాను మిగిలిన సంఘములు అయితే తాలూకా మరియు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరుల ద్వారాను, ఇంకను మిగిలిన సంఘములు వారికి సంబంధించిన అధికారుల ద్వారాను ది. 25-8-72 నాటికి విజయవాడ కోఆపరేటివ్ ట్రైయినింగ్ సెంటరు ప్రిన్సిపాలుకు చేరునట్లు పంపవలెను.

రాయసం వీరేశ్వరశర్మ,
డిప్యూటి రిజిస్ట్రారు/ప్రిన్సిపాల్.

ప్రజల జీవన పరిస్థితి చిత్రించే రచనలు

విజయజ్యోతి సమావేశంలో రచయితలకు విజ్ఞప్తి

కాకినాడ, సెప్టెంబరు 3—గతనెల 27న ఇక్కడ జరిగిన స్థానిక విజయజ్యోతి నికేతన్ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఎస్. బి. సి. డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎస్. ఎస్. రావు అధ్యక్షత వహిస్తూ ప్రస్తుత దేశ పరిస్థితులను సమాజంలోని జీవన పరిస్థితులను ప్రతిబింబింపచేసే గద్య, పద్య రచనలు చేయాలని రచయితలకు కవులకు విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో శ్రీయుతులు ఎస్. సూర్యనారాయణశర్మ, అల్లంరాజు, ఎ. రామమోహన్‌రావు, జ్ఞానానందకవి జి. వెంకటేశ్వరరావు, కోటయ్య, వి. కె. రామారావు, చంద్రరావు ప్రభృతులు కవితాగానం చేశారు. తర్వాత విజయ జ్యోతి నికేతన్‌కు జరిగిన ఎన్నికలలో సంస్థ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయారు. అధ్యక్షులు శ్రీ ఎస్. సూర్యనారాయణశర్మ, ఉపాధ్యక్షులు అల్లంరాజు, కార్యదర్శి శ్రీ శివసత్య, సంయుక్త కార్యదర్శి శ్రీ చైతన్య, కోశాధికారి శ్రీ వి. రామారావు.

కల్చరల్ అకాడమీ

కాకినాడలోని రవీంద్రభారతి కల్చరల్ అకాడమీ నూతన కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయారు. గౌరవ అధ్యక్షుడు: శ్రీ పి. వెంకటనారాయణ అధ్యక్షుడు శ్రీ జె. భాస్కరశర్మ, ఉపాధ్యక్షులు: శ్రీ ఆర్.వి. కృష్ణారావు, శ్రీ రాజగోపాల్, కార్యదర్శి శ్రీ టి.హరనాథ్ సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎం. తిరుపతిరావు, ఎం. సత్యనారాయణ కన్వీనర్ శ్రీ యు. కృష్ణాజీ మరి ఏడుగురు కార్య నిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

మండపేట సొసైటి ఎన్నికల నిలుపుదల

అధికారి గైర్‌హాజరైన పైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాపేశ్వరం, సెప్టెంబరు 3— తూర్పు గోదావరి జిల్లా మండపేట పట్టణంలోని కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు గతనెల 26వ తేదీన జరగవలసి వున్నది.

సొసైటీలో చుట్టు ప్రక్కల ఎనిమిది గ్రామాల ప్రజలు సభ్యత్వం కలిగివున్నారు.

సొసైటీ ఎన్నికలకు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సత్తిరాజు వర్గం, స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ వేగళ్ళ వీర్రాజు వర్గం చాల తీవ్రంగా ప్రచారం చేసుకొన్నారు.

ఉభయ వర్గాలవారు నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల ఆఫీసరు 25 వ తేదీనే తమ బృందంతో వచ్చారు. స్పెషల్ పోలీసువారు కూడా వచ్చారు.

ఎన్నికల ఆఫీసరు 25 వ తేదీ రాత్రి ఎవ్వరికి ఏ విధంగా చెప్పకుండా "హరీ" అయినట్లు తెలిసింది.

26 వ తేదీ ఉదయం నుంచి ఓటర్లు మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు క్యూలో నిలచి, కడకు ఎన్నికల ఆఫీసరు గైరుహాజరయినట్లు కోపోద్రిక్తులయారు.

ఎన్నికల ఆఫీసరుమీద తగు చర్య తీసుకోవలెనని ఓటర్లు కోరుచున్నారు.

నలుగురు సర్పంచ్‌ల సభ్యత్వ తొలగింపు

భువనగిరి, సెప్టెంబరు 3—తమ నమితికి చెందిన నలుగురు పంచాయతి సర్పంచ్‌లు సమితిలో అప్పులుపొంది తిరిగి వాటిని చెల్లించనందున తమ సభ్యత్వాన్ని కోల్పోయారు.

వారు శ్రీ విద్యాసాగర్‌రెడ్డి—తుమ్మూరు, లక్ష్మీనరసయ్య—ముత్తాకోయిలు, యాదగిరి—బండసోమారం, బిక్షపతి—పెడిపల్లి.

భద్రాచలంలో గంజి కేంద్రం

భద్రాచలం, సెప్టెంబరు 3—స్థానిక జనసంఘ శాఖ కార్యకర్తలు కడచిన రెండు రోజులుగా ఒక గంజి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అకేంద్రంద్వారా అరువుకు గంజి సరఫరా చేస్తున్నారు. జనసంఘకార్యకర్తలు పట్టణంలోని అన్ని హోటళ్ళ దేవస్థానం, ప్రైవేటు ఇళ్ళనుంచి గంజిని సేకరిస్తున్నారు. నిత్యం ఈ గంజి కేంద్రంవద్ద కొన్ని వందల మందికి గంజి సరఫరా చేయడం జరుగుతున్నది.

హరిజన కాలనీ

ములుగు, సెప్టెంబరు 3—ములుగు సమితిలోని జంగాలపల్లి గ్రామంలో 60 హరిజన కుటుంబాలకోసం నిర్మించిన ఇళ్ళ కాలనీకి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఈనెల 23న ప్రారంభోత్సవం చేసి, కాలనీకి టంగుటూరి ప్రకాశంపంతులు పేరును నామకరణం చేశారు.

ములుగు సమితి అధ్యక్షుడు శ్రీ వై. పిచ్చిరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పి, ఈ సంవత్సరం ములుగు సమితి ప్రాంతం దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నట్టు తెలియచేశారు.

సభలో శాసనసభ్యుడు శ్రీ సంతోష చక్రవర్తి, మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎం. కృష్ణ, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బి. జనార్దన రెడ్డి ప్రసంగించారు.

ఖమ్మంజిల్లా చేనేత కార్మికులకు పవర్ మగ్గాలు సరఫరా

సహకార సంఘాలలో సభ్యులకు మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 3—ఖమ్మం జిల్లాలో చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా వుండే ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి నాలుగు పవర్ మగ్గాలు లభిస్తాయి.

జిల్లా చేనేత కాంగ్రెసు ప్రతినిధివర్గం నిన్న సహకార పరిశ్రమల మంత్రి శ్రీ జి. రామారెడ్డిను కలసినపుడు ఆయన పై విషయం చెప్పినట్టు తెలుస్తున్నది.

చేనేత కార్మికులకు దుర్భిక్ష నివారణ చర్యల నిమిత్తం కలెక్టరువద్ద గల నిధులనుంచి ఆర్థిక సహాయాన్ని కూడా కలుగజేయగలనని మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రితో చర్చలు జరిపిన ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు గిడ్డం సత్యనారాయణ, ఎ. రామచంద్రయ్య, ఖమ్మంజిల్లా చేనేత కాంగ్రెసుకు చెందిన ఇతర కార్యవర్గం సభ్యులు వున్నారు. వీరికి కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ రజబ్ అలీ నాయకత్వం వహించారు.

చేనేత వస్త్రాల కొనుగోలుకేంద్రాలు

ముఖ్యమంత్రికి రాష్ట్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 3— రాష్ట్ర వ్యాప్తంగాదుర్భిక్షంవల్ల వస్త్రాలు అమ్ముడు కాక బాధలుపడుతున్న వేలాది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే నిమిత్తం వెంటనే "చేనేత వస్త్రాల కొనుగోలు కేంద్రం" ప్రారంభించాలని రాష్ట్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెస్ ఒక విజ్ఞప్తి పత్రంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కోరింది.

ఈ కేంద్రాలను ప్రభుత్వం కాని, ప్రాథమిక కేంద్ర చేనేత సహకార సంఘాలు కాని నిర్వహించవచ్చునని. ఈ కేంద్రాలు చేనేత పారిశ్రామికులకు ఉత్పత్తి చేసిన నిర్ణీత రకాల వస్త్రాలను కొనుగోలు చేయాలని ప్రతినిధివర్గం కోరింది.

కొన్ని వస్త్రాలను పరిశ్రమల శాఖ వారి దుకాణాల ద్వారా, కేంద్ర చేనేత సహకార సంఘాల ద్వారాను విక్రయించడానికి ఏర్పాటు చేయాలని, అద్దరుకంపే తక్కువ ధరకు విక్రయించవలసివస్తే, వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భరించాలని వారు అభ్యర్థించారు.

అనావృష్టి ప్రాంతాలలోని 50 వేలమంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు వందల కొనుగోలు కేంద్రాల నయినా ప్రారంభించవలసి వుంటుందని వారు పేర్కొన్నారు.

చేనేత పారిశ్రామికుల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, ఆంధ్ర చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ టి. రామకృష్ణయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ జె. వెంకటసుబ్బయ్య, డైరెక్టర్లు శ్రీ కె. బసవరాజు, శ్రీ టి. కోటిపీరయ్య ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

ఇది ఉత్పత్తికి తోడ్పడే పథకం కనుక దుర్భిక్ష సహాయ కార్యక్రమాలకు, గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులనుంచి ఈ పథకానికి నిధులు కేటాయించవచ్చునని వారు సూచించారు.

శ్రీ కోటయ్య, ఇతర మంత్రులు, అధికారులతోకూడ చేనేత పారిశ్రామికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చర్చించారు.

హిందూపురంలో 'పద్మశ్రీ' రామారావుకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, సెప్టెంబరు 3— స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో నిర్మింపతలపెట్టిన మునిసిపల్ ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్బు భవన నిర్మాణ మహోత్సవం ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలో పాల్గొనడానికి ముఖ్యఅతిథిగ 'పద్మశ్రీ' ఎస్. టి. రామారావు మొన్న వచ్చారు.

క్లబ్బు దశమ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనలను స్థానిక మహాత్మా గాంధి పురపాలక మహోన్నత పాఠశాల అరుబయలు రంగస్థలంలో ఏర్పాటుచేశారు.

మునిసిపల్ ఉద్యోగులు, ఎస్. టి. ఆర్. అభిమాన సంఘంవారు శ్రీ రామారావుకు స్వాగతపత్రాలను సమర్పించారు. వి. ఎస్. టి. ఆర్. అభిమాన సంఘంవారు రు 501 ల పద్దును బహూకరించారు.

మురారి యడపల్లి బృందంవారు నాట్యాలను, గుంతకల్లు నాటక సమాజంవారు "మహామంత్రి తిమ్మరుసు" నాటికను ప్రదర్శించారు.

మహామంత్రి తిమ్మరుసు పాత్రను చక్కగ పోషించిన శ్రీ బలరాం (మద్రాసు)ను, ఇతర నటులను శ్రీ రామారావు అభినందించి, వారికి ట్రోఫీలను బహూకరించారు.

రిక్రియేషన్ భవన నిర్మాణానికి శక్తి వంచన లేక తాను సహాయపడగలనని, ప్రజోపయోగ కార్యాలకు తాను ఎప్పుడూ సంసిద్ధుడనేనని, కళలను పోషించవలసినవి ప్రజలేనని శ్రీ రామారావు తమకు సల్పిన సన్మానానికి కృతజ్ఞతలను ప్రకటిస్తూ అన్నారు.

పది లక్షల వ్యయంతో 405 బావుల త్రవ్వకం

నెల్లూరు జిల్లా అధికారుల సమావేశం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 3—జిల్లాలో నెలకొని వున్న దుర్భిక్షాన్ని ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించే నిమిత్తం కలెక్టరు శ్రీ అర్. పార్థసారథి, ఐ. డి. ఓ. ఎస్. తహసిల్దారు జిల్లా అధికారుల సమావేశాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు.

ప్రతి సమితికి రూపొందించిన మాస్టరు పథకాల ప్రాతిపదికపై వివరంగా చర్చించిన అనంతరం బుచ్చి, వెంకటాచలం, కోవూరు, గూడూరు, సూళ్ళూరుపేట, కోట పంచాయతీసమితులలో పందిరావులు త్రవ్వించాలని, పది చేలికంపులు వేయాలని సమావేశం నిశ్చయించింది.

కావలి, ఉదయగిరి, వెంకటగిరి సమితులలో 105 బావులను లోతు త్రవ్వించాలని కూడా నిశ్చయించారు. బావులను లోతు త్రవ్వించడానికి మూడు రిగ్గులు వినియోగించాలని కూడా తీర్మానించారు. పూర్తి కాకుండా మిగిలిపోయిన బావులను రెండు లక్షల వ్యయంతో పూర్తిచేయాలని కూడా నిశ్చయించారు.

బావులు లేనిచోట్ల, బలహీన వర్షాలుండే ప్రాంతాలలో నీటికొరత వున్నచోట్ల పది లక్షల వ్యయంతో 450 బావులు నిర్మించాలని కూడా నిర్ణయించారు. ఇవిగాక తక్షణం మంచినీటి సౌకర్యానికి పది లక్షలు, దుర్భిక్ష నివారణ చర్యలకు అయిదు లక్షలు సమావేశం కేటాయించింది.

గ్రామాలలో పర్యటించి, స్వల్పకాలిక పంటలను గురించి ప్రజలలో ప్రచారం చేయాలని వ్యవసాయ అధికారులకు కలెక్టరు సూచించారు. విత్తనాలు, క్రిమిసంహారక మందులు, పశువుల అవసరాల గురించి అధికారులు వివరాలు సేకరించాలని ఆయన అన్నారు.

బావులు, పశువులు నీరుత్రాగే బావులు లోతు త్రవ్వించవలసిందిగా గ్రామ పంచాయతీలకు ఉత్తర్వు చేయడం జరిగింది.

నల్లమల్ల ఫారెస్ట్ మరమ్మతులు, కమలాపురం, దొగదర్తి, ముంగిగుడూరు ఫారెస్ట్‌వంటి అసంపూర్తిగావున్న మధ్యతరహా నీటి పనుల ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి కోరాలని సమావేశం నిశ్చయించింది.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలలో కూలి రేట్లు సడలించాలని, పశువులకు మందులు, సబ్సిడీ ధరలకు పశుగ్రాసం మొదలైన చర్యల గురించి సభ్యులు సూచించారు.

ఈ జిల్లానుంచి ఇతర జిల్లాలకు పశుగ్రాసం రవాణాను అపివేయాలనికూడావారు నిశ్చయించారు.

అడవులలో గొర్రెల పెంపకానికి అనుమతి, వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పించే నిమిత్తం జీడిమామిడి లోటులు పెంపకం తదితర సూచనలను సభ్యులు చేశారు.

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలో ఆకు, అలములు తిని జీవిస్తున్న ప్రజలు

కర్నూలు, సెప్టెంబరు 3— దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన తక్షణ చర్యల గురించి ప్రభుత్వం దృష్టికి తెచ్చే నిమిత్తం స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదుట సి.పి.ఐ.కి చెందిన పి. స్వామిరెడ్డి మూడు రోజుల నిరాహారదీక్షను మొన్న ప్రారంభించారు.

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలోని కొన్ని ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్షం మూలంగా ఆకులు, అలములు తిని జీవిస్తున్నారని. ఇదే పరిస్థితి ఆలూరు, ఠాణేకొండ తాలూకాలలోకూడా నెలకొనివుందని ఆయన అన్నారు.

పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

పెద్దాపురం, సెప్టెంబరు 3— ప్రతి సంవత్సరం తీవ్రమైన ఇసుమానికి గురవుతున్న తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకాను ఇసుప్రాంతంగా ప్రకటించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ మొన్న తీర్మానించింది.

వైస్ చైర్మన్ శ్రీ డి. వి. కె. సూర్యారావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ పర్యవేక్షణలో పనిచేసే విధంగా ప్రతి వార్డులోను అదనంగా ఒక్కొక్క వాచ్ బియ్యం డిపోను నెలకొల్పవలెనని మీపు కోరారు.

సిరిసిల్ల సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, సెప్టెంబరు 3—కరీంనగరం జిల్లా సిరిసిల్ల సమితిలో వర్షాలులేని కారణంగా తీవ్రమైన ఇసుమ ఏర్పడినది. 77 గ్రామాలు 1,98,176 జనాభాగల ఈ సమితిలో ఇంతకు ముందెన్నడూ కనీవిని ఎరుగని విభమైన దుర్భర ఇసుమ ఏర్పడినది.

ఖరీఫ్‌పంటకాలంలో ఈ సమితిలో పరిధి 28,222 ఎకరాలు. రాబి పంటకాలంలో 15,907 ఎకరాల సాగుజరుగుచు వుండేది. మక్క 9570 ఖరీఫ్ కాలంలో. జొన్న, 1000 రాబీ కాలంలో, జొన్న 10155 ఖరీఫ్ కాలంలో, రాబీకాలంలో 149 ఎకరాల సేద్యం జరుగుతుండేది.

సమితిలోని మానేరు ప్రాజెక్టు కింద 14,138 ఎకరాలకు నీటి సరఫరా లభించేది. 271 చెరువులు, కుంటలద్వారా 12,829 ఎకరాల ఖరీఫ్ పంటకాలంలో సేద్యంజరిగేది. 6,504 బావులద్వారా 4,814 ఎకరాలు, 527 పంచిబావుల ద్వారా 987 ఎకరాల సేద్యం జరిగేది.

ఇదిగాక చంద్రగిరి వాగు, చంద్రవాగు చిట్టివాగులవల్ల కూడా 32 ఎకరాల సేద్యం జరిగేది.

సమితిలోని 77 గ్రామాలలో 53 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వున్నది.

ఇన్ని నీటిపారుదల వసతులువున్నా వర్షాలు లేని కారణంగా నీటి సరఫరా దుర్భరమై పైరులు వాడిపోతున్నాయి. కొన్నిచోట్ల పొలాలు బీటలు వారాయి.

ఖరీఫ్ పంటకాలంలో కనీసం 669 మిల్లీ మీటర్ల వర్షం పడుతుండగా 4596 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే పడింది. ఇంత పరకూ వర్షాలు లేవు.

మానేరు ప్రాజెక్టు క్రింద 12 వేల ఎకరాల సేద్యం జరగవలసి వుండగా ప్రాజెక్టులో నీరులేని కారణంగా సేద్యం జరగలేదు.

2,000 ఎకరాలలో బావులక్రింద సేద్యం చేసిన అధిక దిగుబడినిచ్చే పరిపైరులు కూడా వర్షాలు లేని కారణంగా తీవ్రమైన నష్టానికి గురయ్యాయి.

త్రాగే నీటికి పశువులేకాక మనుషులు కూడా తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారు.

సిరిసిల్లసమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి తమసమితిలోనిదుర్భరక్షామాన్ని పత్రికా విలేకరులకు వివరిస్తూ సమితిలో కనీసం 30 చౌకడిపోలను వెంటనే ఏర్పరచి తిండిగింజలను సరఫరా చేయవలెనని, పశువులకు సబ్సిడీపై గ్రాసం సరఫరా చేయవలెనని, ముస్తాబాద, పోతుగల్, చరోడు, బండలింగాపురం, గంభీరావుపేట మొదలైన చోట్ల తీవ్రమైన నీటి కొరత వున్నదని, అయా చోట్ల రిగ్గులు వేయవలెనని కోరారు.

న్యూఢిల్లీలో ప్రకాశం శతజయంతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు ఇక్కడ సమావేశమై "ఆంధ్రకేసరి" ప్రకాశం పంతులుగారి నిస్వార్థ సేవలకు స్వాతంత్ర్య పోరాటంలో ఆయన త్యాగాలకు జోహారులర్పించారు. ప్రకాశంగారి శతజయంతి సందర్భంగా ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ అతిథిగృహంలో ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

రాష్ట్ర హజీ ముఖ్యమంత్రి అర్థిక సంఘం అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

తమిళనాడుకు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. స్వామినాథన్ మాట్లాడుతూ ప్రకాశంపంతులు తెలుగు ప్రజలలోనే కాక దేశమంతటా గౌరవాభిమానాలను చూరగొన్న మహావ్యక్తి అన్నారు.

కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు ప్రసంగిస్తూ. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రకాశంగారి పేరిట స్కాలర్‌షిప్‌ను ప్రారంభించవలె నన్నారు.

రాజ్యసభ సభ్యులు శ్రీ వి. వి. రాజు లోకసభ సభ్యులు శ్రీ ఎస్. వి. పి. పట్టాభి రామారావు ప్రకాశంగారి పంథాప్రకారం పనిచేసే భాగ్యం తమకు కలిగినదని. ఆంధ్ర కేసరి ఎంతటి వైరాగ్యవంతుడో, అంతటి సహృదయుడని అన్నారు.

శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని అన్నివిధాల ఇనుమడింప చేసినవ్యక్తి శ్రీ ప్రకాశం అన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి "ఆంధ్ర కేసరి" సేవ, త్యాగబుద్ధి యువకులకు ఆదర్శం కావలెనన్నారు.

పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. సంజీవరావు వందన సమర్పణం చేశారు.

బయ్యారం

బయ్యారం, సెప్టెంబరు 3—ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా బయ్యారం గ్రామ పంచాయతీలో "ఆంధ్రకేసరి" శతజయంత్యుత్సవం సభ జరిగినది.

బాలాజీపేటలో నిర్మించిన పాఠశాల భవనానికి "ఆంధ్రకేసరి" పేర నామకరణం చేస్తూ సర్పంచ్ శ్రీ యెమపోళు అధ్యక్షతన కమిటీ ఏర్పడినట్లు తీర్మానించినది.

తిరుపతిలో "ఆంధ్రకేసరి" శత జయంత్యుత్సవం

తిరుపతి, సెప్టెంబరు 3—స్థానిక ప్రకాశం శత జయంతి ఉత్సవ కమిటీ తరపున ప్రకాశం శత జయంతి జరిగినది. ప్రకాశంగారి తైలవర్ణ చిత్రాన్ని స్థానిక ప్రకాశం పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులు, ఇతర పెద్దలు పురవీధులలో ఊరేగించారు.

సభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పి. ఎస్. గురవారెడ్డి అధ్యక్షత వహించారు. గాంధీ శాంతి కేంద్రం సంచాలకులు శ్రీ సుబ్రహ్మణ్యరాజు, నెల్లూరు పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ, ప్రకాశం హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీ ఎం. ఎస్. రాజు మొదలైన వారు ప్రసంగించారు.

కడప పట్టణంలో నమూనా చౌకడిపోలు

నెలకొల్పాలని ఆహార ధాన్యాల వర్తకుల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 3— తమ సభ్యులు నుంచి పట్టీలేకుండా వాటాల రూపంలో లక్షన్నర రూపాయలు సేకరించడం ద్వారా, ఈ నెల 21 వ తేదీనుంచి కడప పట్టణంలో నాలుగు "మోడల్ షాపులు" ప్రారంభించాలని కడప ఆహారధాన్యాల వర్తకుల సంఘం నిన్న ఏకగ్రీవంగా తీర్మానించింది.

సమావేశానికి శ్రీ ఎం. వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలను నిరోధించి మార్కెట్‌లో ప్రజలకు సరసమైన ధరలకు అందించడమే ఈ మోడల్ షాపుల లక్ష్యం.

ప్రతి కుటుంబానికి కలెక్టరు నిర్ణయించే కోటా ప్రకారం కార్డుల పద్ధతిపై ఆహార ధాన్యాలను ఈ షాపులనుంచి అమ్ముతారు.

నందికొట్కూరు సమితి రైతులకు స్టేట్ బ్యాంకి ఋణాలు

రు. 6,25,000 లు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 3—ఎక్కువ పంటలు పండించే పథకం కింద స్టేట్ బ్యాంకి ఎనిమిది ఎన్నుకున్న ప్రాంతాలలో 384 మంది రైతులకు రు. 6,25,000 లు మంజూరు చేసింది. భూమి తనఖా పద్ధతిపై బ్యాంకిరెండు వడ్డీలకు అప్పులనుంచింది.

విస్తృత ఎరువుల పథకం కింద నందికొట్కూరు పంచాయతీ సమితి, 22గ్రామాలలోని 620 మంది రైతులకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేసింది. రెండవ దశలో మరో రెండు లక్షల రూపాయలు పంచిపెట్టింది.

కర్నూలు టెలిగ్రాఫ్ డివిజనల్ ఇంజనీరు యూనియన్ వ్యతిరేక వైఖరికి, తమ డివిజన్ కార్యదర్శి శ్రీ ఎస్. శివయ్యను తాడిపత్రి నుంచి కర్నూలుకు, ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్స్ డైరెక్

నటీనటుల ఎన్నిక

ఉదయ భాస్కర ఫిల్మ్స్ వారు తాము నిర్మిస్తున్న రెండు చిత్రాలలో వివిధ పాత్రలను పోషించే మాతన నటీ నటులను తెలుగు తెరకు సమర్పించ నున్నారు. ఈ సంవత్సర దీపావళి సందర్భం 4 వరకు సెట్స్‌పైకి వెళ్ళ డానికి వీలుగా దరఖాస్తు ఫారములు, రు. 5/-లు "ఉదయ భాస్కర ఫిల్మ్స్" పేర క్రాస్‌చేయబడిన పోస్టల్ ఆర్డర్‌గాని బ్యాంకి డ్రాఫ్ట్ గాని పంపి తెప్పించుకొనగలరు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కేంద్రములలో జరుగు స్క్రీన్ టెస్ట్ కార్యక్రమానికి అభ్యర్థులు తమ ఖర్చులతో హాజరు కావలసి ఉంటుంది

చిరునామా : **ఉదయ భాస్కర ఫిల్మ్స్,**

10-3-1092, సోమాజిగూడ, హైదరాబాద్.

అద్భుతమైన పాప్యులారిటీ పోటీ

(112 బహుమతులు) ఎంట్రీ ఫీజు లేదు

ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి

ఎంట్రీ పంపండి ! మీరు చాలతేలికగా బహుమతి పొందగలరు. త్వరపడండి

మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక అల్విన్ రిఫ్రిజిరేటర్.

రెండవ బహుమతి : ఒక టేప్ రికార్డరు లేక ఆటో మాటిక్ కెమెరా లేక రేడియోగ్రాం.

మూడవ బహుమతి : (100) "యాషికా" సూపర్ డీలక్స్ జపాన్‌మోడల్ పోర్టబుల్, 3 బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్. ధర రు. 275/-

నాల్గవ బహుమతి : (10) "యాషికా" జూనియర్ 3 బ్యాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టర్. ధర రు 250/-

పై తెల్పిన ఖాళీ గళ్ళలో అడ్డముగా, నిలువుగా, అయిమూలగా ఎటుకూడినను మొత్తం 34 వచ్చునట్లుగా 1 నుంచి 16 వరకు గల అంకెలను ఉపయోగించండి.

ఎంట్రీ ఫారం తీసుకొనుటకు ఆఖరు తేదీ : 20-9-72

ఫలితము 22-9-72 న ప్రకటించబడును.

యాషికా ట్రాన్సిస్టర్ పాప్యులారిటీకోసం ఈ పోటీ పెట్టబడినది.

సహాయము కొరకు 30 మొత్తము గల నమూనా

11	1	14	4
2	6	13	9
12	8	3	7
5	15	0	10

నిబంధనలు : (1) సాదా కాగితం ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దుబాటుల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు కట్టుబడ్డముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలను సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. సగము బహుమతులు ఇవ్వబడవు. (5) మొదటి బహుమతి (1) మా అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి : పైన అడ్డముగా వున్న మూడు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి : మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి : ప్రమోటర్లకు సంతృప్తి కలిగించిన ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారు సరళ బహుమతులు పొందుటకు పోస్టేజి ప్యాకింగ్ రైలెన్సు ఫీజు చెల్లించాలి. (10) 3 మరియు 4వ బహుమతులు పొందినవారుకూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. (11) ఫలితములకు 25 పైసల పోస్టలు స్టాంపులు పంపండి. (12) మీ చిరునామా ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక కుటుంబము ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. (14) కటింగ్ లేక విజంభనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి.

SEND YOUR ENTRY TODAY,
DIRECTOR CONTEST DEPARTMENT,
Appollo Agency 2194, KALYANPURA DELHI - 6.

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

(1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 83 ననుసరించి ప్రకటించబడినది)

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడ మేమనగా 1965వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 81 (2) ననుసరించి ది 12-6-70 నెం 153 రు తీర్మానములో గుడివాడ మున్సిపల్ పరిహద్దులలోని యిండ్లు మరియు స్థలములపై లేక రెండింటిమీదను మరియు భూ స్థలములమీదను అనగా వ్యవసాయము నకు ఉపయోగింపబడని స్థలములపైనను పరరు చట్టములోని సెక్షన్ 81, 83 మరియు సవరింపబడిన సెక్షన్ 91 ననుసరించియు మరియు గవర్నమెంటువారిచే జారీచేయబడిన నిబంధనలమేరకు అర్ధసంవత్సరపు ప్రాతిపదికపై ది 1-10-1970 తేదీ నుండి ఆస్తి పన్ను విధించుటకు ఉద్దేశించి సరళ ఉద్దేశమును 81 (2) సెక్షన్ ననుసరించి ఈ పట్టణములోను మరియు ఆంధ్రపత్రిక 12-7-1970 దినపత్రికలోచి ప్రకటించిన తేదీ లగాయతు 30 రోజులలోపల పై విధముగా విధింపబడు ఆస్తిపన్నులపై ఆక్షేపణలుగాని మరియు సలహాలుగాని గుడివాడ మునిసిపల్ కౌన్సిల్‌వారి పరిశీలనకొరకు మున్సిపల్ సెక్రటరీ గారికి దాఖలు చేసుకొనవచ్చునని ప్రకటించబడి యున్నది.

పై నిర్ణయించిన గడువుకాలము లోపుగ అందిన ఆక్షేపణలు కౌన్సిలువారు పరిశీలించి ది. 17-8-1970 తేదీ నెం. 282 రు గల కౌన్సిలువారి తీర్మానములో ది. 1-10-1970 నుండి అర్ధ సంవత్సరపు ప్రాతిపదికపై అదే తీర్మానములో ఉదహరించిన రేట్ల విధింపు ఖాయపరచియున్నారు. మరల ది. 2-1-1971 అన్. ఓ. సి. నెం. 71110/70 కె2 గల ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ డైరక్టరుగారి ఉత్తరము ననుసరించి ది. 1-4-1971 నుండి అర్ధ సంవత్సరపు ప్రాతిపదికపై ది. 17-8-70 తేదీ నెం. 282 రు తీర్మానంలో ఖాయపరచిన రేట్లను విధించుటకు 18-1-1971 నెం. 644 రు తీర్మానంలో తీర్మానించి యున్నారు.

అందుపై ది. 25-1-1971 నెం 211 రు హెచ్1-71-5 గల పురపాలనా శాఖ ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి ది. 9-2-71 నెం 696 రు తీర్మానములో ది 17-8-1970 తేదీ నెం 282 రు తీర్మానములో నిర్ణయించినరేట్లను అమలుజరుపుటకు తీర్మానించి మరల సదరు విషయము పునరాలోచించి ది 22-2-71 వ తేదీ నెం 701 రు తీర్మానములో పైచదువుకొని నగవర్నమెంటు వారి ఉత్తరములో తెలియవరచిన రేట్లను ది 1-4-1971 తేదీనుండి అర్ధ సంవత్సరపు ప్రాతిపదికపై అమలుజరుపుటకు తీర్మానించియున్నారు. పరరు ప్రకటన ది 27-2-1971 ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన మీదట అంధ్రప్రదేశ్ ప్రభుత్వ జి. ఓ. యం. యస్. నెం. 299 యం. ఏ. ది 30-3-1971 ఉత్తరువులలో ఈ మున్సిపాలిటీకి రివిజన్. అమలుజరుపు తేదీని 1-4-1971 నుండి కాల నిర్ణయము లేకుండా వాయిదా వేసియున్నది. తిరిగి జి. ఓ. యం. యస్. నెం. 659 యం. ఏ. ది 18-8-1972 వాయిదావేసిన రివిజన్ 1-10-1972 నుండి అమలులోనికి రావలయునని ఉత్తరువులు చేసియున్నది. అందుపై కౌన్సిలువారు నెం. 849 రు గల ది 30-8-1972 తీర్మానములో ఇదివరలో నెం. 701 రు ది 22-2-71 తేదీన తీర్మానములో నిర్ణయించి, ది 27-2-71న ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రకటించిన రేట్లపై అస్తి పన్నులు ది 1-10-1972 నుండి విధించుటకు తీర్మానించియున్నారు. కావున గుడివాడ మున్సిపల్ పరిధిలో అస్తిపన్ను విధింపు అర్ధ సంవత్సరపు ప్రాతిపదికపై ది 1-10-72 నుండి 27-2-71 ఆంధ్రపత్రికలో వెలువడిన ప్రకటనలో వివరించిన రేట్లపై అమలులోనికి వచ్చునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(సం) పి. నాగేశ్వరరావు,
కమీషనర్.

31-8-72 గుడివాడ పురపాలకసంఘం.

400 మీటర్ల హర్డిల్స్ పోటీలో కొత్త రికార్డు

ఉగాండాకు చెందిన అకిబువాకు స్వర్ణపతకం

పోల్‌వాల్ట్ పోటీలో అమెరికా ఓటమి

మ్యూనిక్, సెప్టెంబరు 3— నాలుగు వందల మీటర్ల హర్డిల్స్ పోటీలో ఉగాండాకు చెందిన అకిబువా ప్రపంచ రికార్డు నెలకొల్పి స్వర్ణపతకం సంపాదించడం, పోల్‌వాల్ట్ పోటీలో అమెరికా మొట్టమొదట పరాజయం నిన్నటి ఒలింపిక్స్‌లో విశేషాలు.

ఏతకాలను సంపాదించడంలో తూర్పు జర్మనీ సోవియెట్ యూనియన్, అమెరికా లను పోటీగా వస్తున్నది. తూర్పు జర్మనీ నిన్న మొత్తం ఆరు స్వర్ణపతకాలు సంపాదించింది. దీనితో ఇంత వరకు ఈ జట్టుకు 16 స్వర్ణపతకాలు లభించాయి.

నిన్న అయిదు స్వర్ణపతకాలను పొందిన అమెరికా కంటె తూర్పుజర్మనీ రెండుపతకాలు తక్కువగా వున్నది.

మొత్తం 21 స్వర్ణపతకాలతో సోవియెట్ యూనియన్ తన ఆధిక్యతను నిలుపుకున్నది.

22 ఏళ్ళ అకిబువా నాలుగువందల మీటర్ల హర్డిల్స్ పోటీలో ప్రత్యర్థులను మట్టి గరిపించి ఘనవిజయం సాధించాడు.

పోల్‌వాల్ట్‌లో మొదటిసారిగా స్వర్ణపతకం సంపాదించిన నాన్‌అమెరికన్‌గా తూర్పు జర్మనీకి చెందిన ఊల్‌గాంగ్ నార్డవిన్ విజయం సాధించాడు.

ఈత పోటీలలో రోలండ్‌మాట్సు రెండు వందల బ్యాక్ స్ట్రోక్ పోటీలలోను, పంద మీటర్ల పోటీలోను స్వర్ణపతకాలు సంపాదించాడు.

సైకిల్ పందెం

వేయిమీటర్ల సైకిల్‌పోటీలలో ఫ్రాన్సుకు చెందిన దేనిలు మారిలన్ తన ఒలింపిక్ టైటిల్ నిలబెట్టుకున్నాడు.

ఈ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన డాన్ నిఖాల్సన్ రజత పతకం. సోవియెట్ యూనియన్‌కు చెందిన ఒమరఫక్‌టా కాంస్య పతకం పొందాడు.

తూర్పు జర్మనీ విశిష్టత

తూర్పుజర్మనీ పడవ పందెంలో మూడు స్వర్ణపతకాలుసంపాదించి,పతకాలజాబితాలో అమెరికాతో పోటీ పడుతున్నది.

నిన్నటివరకు జరిగిన పోటీలలో తూర్పు జర్మనీ జట్టు 16 స్వర్ణపతకాలు పొందింది.

పడవ పందెంలో సోవియెట్ యూనియన్ రెండు స్వర్ణపతకాలను సంపాదించి, తన రికార్డును 21 కి చేర్చింది.

న్యూజిలెండ్ జట్టుకూడా పడవపందెంలో ఒక స్వర్ణపతకం సంపాదించింది.

అథ్లెటిక్స్ పోటీలలో పురుషుల డావలిన్‌లోలో పశ్చిమజర్మనీకి చెందిన క్లాస్‌వాల్టర్ టన్ అధిక్యతలో వున్నాడు.

పెంటాథ్లన్ పోటీలో బ్రిటన్‌కు చెందిన మేరీ పీటర్స్ 1020 పాయింట్స్‌తో అధిక్యతలో వున్నది.

పడవ పందెంలో స్కుల్స్ పోటీలో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ అర్జెంటీనాకు చెందిన దెమిడి ఓడిపోవడం విశేషం.

ఈత పోటీలలో అమెరికాకు చెందిన మార్క్ స్పిట్జ్ పందమీటర్ల ఫ్రీ స్టయిల్ పోటీలో రెండవ స్థానం మాత్రమే పొంద గలిగాడు. ఈ పోటీలో స్వర్ణపతకాన్ని ఆస్ట్రేలియాకు చెందిన మైక్ వెండెన్ సంపాదించాడు.

అయితే, ఫ్రీ రైఫిల్ షూటింగ్‌లో అమెరికాకు చెందిన విగ్గార్ స్వర్ణపతకం సంపాదించాడు.

కమల్ జీత్‌సింధు ఓటమి

భారత యువతి కమల్ జీత్‌సింధు నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడానికి అర్హత సంపాదించలేక పోయింది. ఆమె ఏనిమిదవ స్థానం మాత్రమే పొందగలిగింది.

శ్రీరామ్ సింగ్, ప్రవీణ్ కుమార్ ఇద్దరూ పోటీలనుంచి తప్పించబడినారు.

స్కీట్‌షూటింగ్ పోటీలో భారతదేశానికి చెందిన కర్నీసింగ్ నాలుగు పాయింట్స్ కోల్పోయి 36 వ స్థానం మాత్రమే పొంద గలిగాడు. ఈ పోటీలో రష్యా, పశ్చిమ జర్మనీ అధిక్యతలో వున్నాయి.

వివిధ దేశాలకు స్వర్ణ పతకాలు

400 మీటర్ల పురుషుల హర్డిల్స్ పోటీలో ఉగాండా 800 మీటర్ల పురుషుల హర్డిల్స్‌లో అమెరికా. 800 మీటర్ల స్త్రీల హర్డిల్స్ పోటీలో తూర్పు జర్మనీ స్వర్ణపతకాలు సంపాదించినవి.

డిస్కస్ త్రో పురుషుల పోటీలో చెకోస్లోవాకియా స్వర్ణపతకం పొందింది.

షూటింగ్‌లో మావింగ్ టాన్జెట్స్‌లో సోవియెట్ యూనియన్‌కు స్వర్ణపతకం లభించింది.

స్కీట్ షూటింగ్‌లో పశ్చిమ జర్మనీ స్వర్ణపతకం కైవసం చేసుకున్నది.

రెండు వందల మీటర్ల పురుషుల బ్యాక్ స్ట్రోక్ ఈత పోటీలో తూర్పు జర్మనీ విజయం పొందింది.

స్త్రీల వందమీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ ఈత పోటీలో అమెరికాకు చెందిన కాల్ బంగాడ పతకం పొందింది.

రాపిడ్ ఫైర్‌పిస్టల్ పోటీలో పోలెండ్, గ్రూప్‌లో సోవియెట్ యూనియన్ ప్రథమ స్థానంలో వున్నది.

'బి' గ్రూప్‌లో జపాన్ ప్రథమస్థానంలో వున్నది.

బాస్కెట్‌బాల్

బాస్కెట్‌బాల్ పోటీలో పరాజయమెరుగని సోవియెట్ జట్టు తమ కంటె అల్పమైన ఫిలిప్పీన్స్ జట్టును 111-80 పాయింట్స్ తేడాతో ఓడించింది. అయితే అయిదువేల మంది ప్రేక్షకులు ఫిలిప్పీన్స్ జట్టు ధైర్య సాహసాలకు అభినందనపూర్వకంగా హర్షధ్వనులు చేశారు.

అట మొదటి అర్ధభాగానికి సోవియెట్ జట్టు 57-40 పాయింట్స్ అధిక్యతలో వున్నారు.

మరొక మ్యాచ్‌లో ఇటలీ జట్టు 71-54 పాయింట్స్ తేడాతో పూర్టోరికా జట్టును ఓడించింది.

క్లాస్ "బి" మ్యాచ్‌లలో సోవియెట్ జట్టు 12 పాయింట్లుతో అగ్రస్థానంలో వున్నది.

మరొక మ్యాచ్‌లో క్యూబా జట్టు జపాన్ జట్టును 108-63 పాయింట్సు తేడాతో ఓడించింది.

సైకిల్ పందెంలో నార్వేకు స్వర్ణ పతకం

నార్వేకు చెందిన నార్వో క్నుడ్సెన్ గంటకు 30 మైళ్ళ వేగంతో సైకిల్ తొక్కి స్విట్జర్లెండ్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ కుర్మన్‌ను ఓడించి స్వర్ణ పతకం సంపాదించాడు.

కుర్మన్‌కంటె క్నుడ్సెన్ 6.22 సెకండ్లు ముందు గమ్యం చేరాడు.

ఒలింపిక్ పోటీలలో భారతీయుల వైఫల్యం

లోకసభలో ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— ఒలింపిక్ పోటీలలో భారతీయ క్రీడాకారుల వైఫల్యం పట్ల లోకసభలో ఆందోళన వ్యక్తపరచింది. ఒలింపిక్స్‌లో భారతీయ అధికారులు, క్రీడాకారుల ప్రవర్తన గురించి వస్తున్న వార్తలపట్ల కాంగ్రెసు సభ్యుడు శ్రీ శంకర్ దయాళ్ సింగ్ ఆందోళన వెలిబుచ్చారు.

కొందరు క్రీడాకారుల బృందములు ఒలింపిక్ గ్రామంలో పుంటున్నారన్న విషయంలో స్పష్టీకరణ కావాలని ఆయన అన్నారు.

క్రీడాకారులవల్ల అధికారుల పైఖరి బాగా లేదన్న వార్త కూడా నిజమేనా అని ఆయన అడిగారు.

ఈ అంశాలను గురించి సభ్యులకు సరైన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మ్యూనిక్ ఒలింపిక్ కేంద్రంవద్ద అల్లర్లు

యుద్ధ వ్యతిరేక ప్రదర్శనల ఫలితంగా

మ్యూనిక్, సెప్టెంబరు 3 — మ్యూనిక్ ఒలింపిక్ కేంద్రంవద్ద యుద్ధ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా అల్లర్లు జరిగినవి. ప్రదర్శకులకు మధ్య జరిగిన ఘర్షణలో మొత్తం 58 మంది పోలీసులకు, ఇతరులు ముగ్గురికి గాయాలు తగిలినవి.

శాంతియుతంగా ప్రారంభమైన రెండు వేలమంది ప్రదర్శన వీధి పోరాటంగా పరిణమించిన తరువాత పెక్కు గంటలకు పోలీసులు గాయపడిన వారి వివరాలు ప్రకటించారు.

ప్రదర్శకులు, జర్మనీలో ఇంతవరకు కనివినిఎరుగని క్రూరత్వాన్ని ప్రదర్శించారని, పోలీసులపై గొడ్డళ్ళతో, ఇనప కడ్డీలతో రబ్బరు గొట్టాలతో, బాయనెట్సుతో దాడి జరిపారని జర్మనీ అంతరంగికశాఖ మంత్రి బ్రూనోమెర్క్ చెప్పాడు.

ప్రదర్శకులలో ఎంతమందికి గాయాలు తగిలినవో అంచనాలేదు.

'జీవితాంతం ఛాంపియన్‌గా వుండడమే నాధ్యేయం'

బాబీ ఫిషర్ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 3—ప్రపంచ చదరంగంలో 26 సంవత్సరాల సోవియెట్ ఆధిపత్యాన్ని ప్రద్దలు చేసిన చదరంగం నిపుణుడు బాబీ ఫిషర్, మిగిలిన తన జీవితకాలమంతా ప్రపంచ ఛాంపియన్‌గా వుండడమే తన ధ్యేయమని ప్రకటించాడు.

రీక్‌జవిక్‌లో బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ అదే తన లక్ష్యమని అయన చెప్పారు.

స్పాస్కీపై తన విజయం కమ్యూనిజంపై విజయంగా ఫిషర్ వర్ణించారు.

సోవియెట్ యూనియన్ చదరంగాన్ని ఒక ప్రచారసాధనంగా వినియోగిస్తున్నదని అయన ఆరోపించారు.

సోవియెట్ రష్యా వారు గత 20 సంవత్సరాలుగా సైనిక శక్తి, మేధాశక్తి గురించి గొప్పలు చెప్పుకొంటూ, వారి మేధాశక్తి ఏమిటో తాను తేల్చివేశానని అయనన్నాడు.

రీక్‌జవిక్ పోటీలో తన ప్రత్యర్థులను గురించి అడిగినపుడు స్పాస్కీకి వ్యతిరేకంగా తాను ఏమీ ప్రత్యాదు చేయలేదని అయన అన్నాడు.

తనతో పోటీ చేసిన వారిలో స్పాస్కీ ఉత్తమ ప్లేయర్ అని, తాను తిరిగి ఒకసారి స్పాస్కీతో ఆడాలని ఫిషర్ అన్నాడు.

గన్నవరంలో విద్యార్థులకు ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలు

గన్నవరం, సెప్టెంబరు 3— కృష్ణాజిల్లా గన్నవరంలో విద్యార్థులకు ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్టు స్థానిక వి. ఎస్. సెయింట్‌జాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జూలియస్ తెలియజేశారు.

కోస్తా, ఆంధ్ర జిల్లాలలోని హైస్కూళ్ళ విద్యార్థులకు మాత్రమే ఇది పరిమితం.

దరఖాస్తులను "గేమ్స్ సెక్రటరీ. వి. ఎస్. సెయింట్‌జాన్ హైస్కూల్, గన్నవరం, కృష్ణాజిల్లా" చిరునామాకు ఈ నెల 15 వ తేదీలోగా పంపవలసి వున్నది.

గుప్తధనం పట్టివేతకు సమగ్రమైన బిల్లు

రాజ్యసభలో శ్రీ గణేశ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— గుప్తధనం నిల్వచేసే చర్యలను అరికట్టడానికి వాంఛూ కమిటీ సిఫార్సుల ప్రాతిపదికపై ఒక సమగ్ర బిల్లును ప్రభుత్వం వీలైనంత త్వరలో తయారు చేస్తుందని రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. అర్. గణేశ్ చెప్పారు

వాంఛూ కమిటీ నివేదికపై రెండుగంటల చర్చకు జవాబు ఇస్తూ ఈ సిఫార్సులను ప్రస్తుతం పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

కమిటీ మొత్తం 396 సూచనలు చేసిందని, వీటిలో 213 సిఫార్సులు అమలుకు చట్టం అవసరమని అయన చెప్పారు.

గుప్తధనం వెలికి తీయకుండా కాపాడడానికి ప్రభుత్వ పార్టీ స్వార్థంతో పని చేస్తున్నదన్న విమర్శను అయన ఖండించారు.

ఈ సమస్య మానవ ప్రపంచ యుద్ధకాలంలో తలెత్తిందని అయన చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం కూడా సంఘ వ్యతిరేక శక్తులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని అయన చెప్పారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— బొకారో ఉక్కు ఫ్యాక్టరీలోని మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ ఈనెలాఖరులోగా పని ప్రారంభిస్తుందని మంత్రి శ్రీ మోహన్ కుమార్ మంగళం రాజ్యసభలో చెప్పారు.

ఈ ఫర్నేస్ ఆగస్టులోనే పని ప్రారంభించవలసి వున్నదని. అయితే, యంత్రసంబంధమైన చిక్కులవల్ల ఆలస్యం జరిగిందని అయన చెప్పారు.

మొదటి దశలో ఫ్యాక్టరీ 17 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తుంది.

శ్రీకాశవాణి

సోమవారం, సెప్టెంబర్ 5

విజయవాడ

ఉ॥ 6-04 భక్తిరంజని, 7-15 లయ విన్యాసం, 7-30 వాద్యబృందం, 7-45 సంగీత శిక్షణ, 8-20 చదలవాడ సత్యనారాయణ : వయోలిన్, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-05 చదలవాడ సత్యనారాయణ : వయోలిన్, 12-40 హైదరాబాద్ వార్తలు, 1-20 చిత్రతరంగిణి, 1-30 వనితా వాణి-స్త్రీల కార్యక్రమం, 2-10 ఫర్ హైస్కూల్స్, సా॥ 5-30 హైదరాబాద్ వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 పురాణ కాలక్షేపం, 6-30 కర్నాటక, 6-50 కబుర్లు, 7-15 హైదరాబాద్ వార్తలు, 7-45 యువ భారతిలో వయోజన విద్య : ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా—రూపకం—లలిత సంగీతం, 8-15 స్పాట్‌లైట్, 9-30 అంగ్ల వార్తా కార్యక్రమం, 10-00 నజీర్ జహీరుద్దీన్ డాగర్, నజీర్ ఫయాజుద్దీన్ డాగర్.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-10 భక్తిరంజని, 7-15 దీక్షితర్ కీర్తనలు, 7-45 ఈపాట నేర్చుకుందాం, 8-30 విజయవాడవార్తలు, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-05 చిట్టిబాబు : మీణ, 12-20 హిందీ పాఠం, 12-40 కార్మికుల కార్యక్రమంలో పనితో పనపాట - సంధాన, ఉత్తరాలు-జవాబులు, పాటలు, 1-10 చిత్రసీమ, 1-30 వనితావాణి, 2-10 ఫర్ హైస్కూల్స్, సా॥ 5-30 శకుంతలా చిల్లప్ప 5-35 సుఖసంసారం, 6-05 ప్రాంతీయవార్తలు 6-25 ప్రసార విశేషాలు, 6-30 గ్రామసీమలు కార్యక్రమంలో సర్పంచులే వున్న గౌరెలు — సంరక్షణ — సంఘటన, 6-55 నేస్తం సహకారం, 7-00 ఆనగఆనగ—పిల్లలకు, 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి కార్యక్రమంలో ప్రశ్న తరవేదిక, మెతగా పరిషత్ తరువాత తాడిపెట్టుట, వి. రామారావుతో పరిచయం, 7-45 లలిత సంగీతం, 8-00 చిత్తగించవలెను, 8-15 చిత్రసీమ, 8-30 సంగీత చర్చ : సంతాన గోపాలకారియార్‌తో పరిచయం, 8-45 వచ్చిన వాడు చుట్టం— నాటిక, 9-15 గీతభారతి, 9-30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ టాక్స్ (ఢిల్లీ నుంచి రిలే) 10-00 మళ్ళీ విందాం.

హైదరాబాద్—బి

ఉ॥ 7-05 లలిత సంగీతం, 7-30 విద్యార్థిలోకం, 8-10 హిందుస్థానీ సంగీతం, 9-00 శాస్త్రీయసంగీత్, మ॥ 2-30 శ్రీలకు, సా॥ 5-30 హిందూస్థానీ సంగీతం, 6-10 రంగులతెర-కవంత కార్యక్రమం, 7-05 కర్ణాటక సంగీతం, 8-05 భాగవత్ భజన, 8-35 వాద్యసంగీత్, 9-00 ఘజల్స్, 9-45 నైరంగ్.

మద్రాస్ — ఎ

ఉ॥ 6-15 ఒలింపిక్ గోల్స్ గురించి ఢిల్లీనుంచి రిలే, 6-35 ఎస్. రమణ : వేణువు, 7-00 ఎం. ప్రభావతి, 7-25 ఎస్. రాజం, 7-45 వి. ఎస్. జానకిరాం: వీణ, వి. ఎస్. చేదగిరి:వయోలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్:మృదంగం, 9-04 చిత్రగానం, మ॥ 11-30 ఫర్ హైస్కూల్స్, 12-04 వి. సుందర రాజన్:గాత్రం, 12-50 మెల్లికై, 1-04 స్త్రీలకు, 1-30 చిత్రగానం, 2-10 వార్తా గోష్ఠి, 2-30 పి. సుందరరాజన్, 3-10 ఫర్ హైస్కూల్స్, సా॥ 5-04 జయలక్ష్మి సదరాజన్, 6-05 కార్యక్రమ వివరణ, 6-20 హనిల కెయిదిగన్, 6-30 రూపకం, 7-00 ప్రసంగం, 7-30 వ్యవసాయదారులకు, 8-04 రాగం, తానం, పల్లవి, 8-45 టాక్, 9-15 శెలిందర్:కొత్త గేయాలు, 9-30 సాహిత్య కార్యక్రమం, 10-30 హిందూస్థానీ సంగీతం.

మద్రాస్—బి

ఉ॥ 6-55 మంగళధ్వని, 7-26 యూనిపర్శిటీ ఆఫ్ ది ఎయిర్ (అంగ్లం), 7-45 ఇతికోట్కాలం, మ॥ 12-40 వాద్యసంగీతం, 12-50 మద్రాస్ ఎ వరె, 1-04 వెస్ట్రన్ మ్యూజిక్, మ॥ 5-30 వెస్ట్రన్ మ్యూజిక్, 6-05 మద్రాస్ ఎ వరె, 6-30 స్వీదురవిత, దాశరథి, జానపద గేయాలు, 7-15 ఇలయ భారతం, 8-15 రేడియో న్యూస్‌రీల్, 9-15 స్పాట్‌లైట్, 9-30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ డిస్కషన్ (ఢిల్లీ నుంచి రిలే) 10-00 పాశ్చాత్య సంగీతం.

రాజ్యసభలో శ్రీ గణేశ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— గుప్తధనం నిల్వచేసే చర్యలను అరికట్టడానికి వాంఛూ కమిటీ సిఫార్సుల ప్రాతిపదికపై ఒక సమగ్ర బిల్లును ప్రభుత్వం వీలైనంత త్వరలో తయారు చేస్తుందని రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. అర్. గణేశ్ చెప్పారు

వాంఛూ కమిటీ నివేదికపై రెండుగంటల చర్చకు జవాబు ఇస్తూ ఈ సిఫార్సులను ప్రస్తుతం పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

కమిటీ మొత్తం 396 సూచనలు చేసిందని, వీటిలో 213 సిఫార్సులు అమలుకు చట్టం అవసరమని అయన చెప్పారు.

గుప్తధనం వెలికి తీయకుండా కాపాడడానికి ప్రభుత్వ పార్టీ స్వార్థంతో పని చేస్తున్నదన్న విమర్శను అయన ఖండించారు.

ఈ సమస్య మానవ ప్రపంచ యుద్ధకాలంలో తలెత్తిందని అయన చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం కూడా సంఘ వ్యతిరేక శక్తులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని అయన చెప్పారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి !

74 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద

రాజకుమారిలో
రవీంద్ర ఆర్టు పిక్చర్స్
దత్తపుత్రుడు
(పూర్తి రంగుల చిత్రం)

పటమట- శ్రీ దుర్గామహాల్‌లో
శ్రీరామ్ ఫిలిమ్స్
నిజం నిరూపిస్తా
(ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)

శ్రీ సారథీ స్టూడియోస్ వారి
ఆత్మీయులు
నాగేశ్వరరావు, దాణశ్రీ

కృష్ణ సమర్పించు
జయప్రద విక్రమ్
పండంటి కాపురం
ఈస్ట్‌మన్‌కలర్

అమ్మవారి
జనప్రియ
సత్యనారాయణ
ఎమ్. శ్రీనివాసచందర్ M.A.

ఆవేశంతో కూడిన
అవార్డులు
ఎలాంటి అవార్డులకు
వారి తీస్కాయట్టి
అబ్బాయిగారు అమ్మాయిగారు
నిర్మాత: ఓ. బి. నారాయణ
దర్శకత్వం: చిరాను చంద్రశర్మ
శ్రీశ్రీరిల్స్

సూర్యచంద్ర క్రియేషన్స్
విజయ
దరువులు
వైజయంతి మూవీస్

మా నాన్న రేస్తున్నవన్ని తప్పుడు లెక్కలే, ఎవరి కెంప ముంచుతాడో ఏమిటో? ఆఫీసులో మరోకర్ని గుమస్తాగా పెట్టుకుంటే ఇవన్ని ఎక్కడ బయటపడతాయో అని, నన్నే పెట్టుకున్నాడు, ఆఫీసులో నా పని ఏమిటో తెలుసా? మాయబుమానురాలి కూతుర్ని లవ్ చేయటం, ఇది నా చేతకాదు, మీరు చూచి సలహా ఇస్తారా!

పతకమూరి సుబ్బారాయుడు సమర్పణలో
భానూమూవీస్
కన్నతల్లి
నిర్మాతలు
డి. వివేకానందరెడ్డి, రుద్రరాజు సీతారామరాజు
దర్శకత్వం: టి. మాధవరావు
తదుపరి చిత్రం: ఎం. కె. ఫిల్మ్స్ వారి
లక్ష్మీ ప